రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

అంగరంగ వైభవం.. శ్రీరేణుకా ఎల్లమ్మ కల్యాణోత్సవం 3

ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం
-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

వికారాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త : జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరుగకుండా పకడ్బందిగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో సంబంధిత అధికారులతో ఇసుక రవాణాపై సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఇసుక అక్రమ రవాణా జరగకుండా విస్తృత తనిఖీలు చేపట్ట డంతో పాటు సరిహద్దుల వద్ద ప్రత్యేక నిఘా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, రెవె న్యూ శాఖల సమన్వ యంతో జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి రిపోర్ట్ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవె న్యూ) లింగ్యా నాయక్, జిల్లా పంచాయతి అధికారి జయసుధ, ఎడి మైన్స్ సత్యనారాయణ, గ్రౌండ్ వాటర్ ఎడి రవి, ఎ ఓ పర్వీన్ బేగం, తహసిల్దార్లు పాల్గొన్నారు.

అనాథ పిల్లల సంక్షేమానికి చర్యలు తీసుకోండి

జిల్లాలో కరోనా సమయంలో తల్లి దం డ్రుల ు కోల్పోయిన పిల్లలకు జూమ్ ద్వారా సమావేశం నిర్వహించి వారి యోగ క్షేమాలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆరా తీశారు. మంగళవారం శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జూమ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఛాంబర్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పిల్లలతో మాట్లాడుతూ, వారి సమస్యల ు, యోగ క్షేమాల ు, ఆరోగ్యం, విద్య గురించి, శిశు సంక్షేమ శాఖ ద్వారా అందిన ఆర్థిక సహాయం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలు కూడా కలెక్టర్‌తో మాట్లాడారు. అందరూ బాగా చదువుకుని, భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగా లని కలెక్టర్ సూచించారు. ఈసమా వేశంలో అదనపు కలెక్టర్ లింగా నాయక్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, బి ఆర్ బి కో ఆర్డి నేటార్ కాంతారావు, డిసిపిఓ శ్రీకాం త్, పిఓ ఆంజనేయులు పాల్గొన్నారు.

చెట్టినాడ్ ఫ్యాక్టరీ సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపి కొండా విశ్వేశ్వరరెడ్డి

మెడలు వంచుతా
చెట్టినాడ్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అల్టిమేటం

- రైతులకు వారంలోపు పరిహారం చెల్లించాలి
- మా మామకు యాజమాన్యం దోస్త్ కావచ్చు.. నాకు రైతులే ముఖ్యం
- వారికి న్యాయం జరుగకుంటే .. ఫ్యాక్టరీకి అడ్డుగా రైతులతో కలిసి పడుకుంటా
- ప్రస్తుతం ఉన్న ట్రాక్‌ను తొలగించి 18 పిల్లర్లతో కొత్తది నిర్మించాల్సిందే

(ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి)

వారం రోజుల క్రితం రాత్రి పూట కురిసిన ఓ వర్షం ఆ గ్రామానికి కాళరాత్రిగా మారింది. ఓ ప్రైవేటు సిమెంట్ ఫ్యాక్టరీ నిర్వాహకం వల్ల వరదనీటితో గ్రామం నిండా మునిగిపోయింది. చాలా ఇళ్లల్లోకి నీరు రావడం వల్ల నిరాశ్రయులైన జనం తట్టాబుట్టా పట్టుకొని మరో చోటకు వెళ్లారు. దీనిపై స్పందించిన చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వరరెడ్డి మంగళవారం ఆ గ్రామాన్ని సందర్శించారు. ఈ దుస్థితికి కారణమైన చెట్టినాడ్ సిమెంట్ యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మా మామ అపోలో ప్రతాప్‌రెడ్డికి చెట్టినాడ్ యాజమాన్యం దోస్త్ అయ్యిండొచ్చు. కానీ ప్రజలకు అన్యాయం జరిగితే యాజమాన్యం మెడలు వంచేస్తా. రైతులకు వారం రోజుల్లో నష్టపరిహారం చెల్లించాలి. రైతులకు ఎంత నష్టం వాటిల్లితే అంత పరిహారం చెల్లించాల్సిన బాధ్యత యాజమాన్యానిదే. వారం రోజుల్లో వారికి న్యాయం జరుగకుంటే ఫ్యాక్టరీ మనుగడ ఎలా సాగుతుందో చూస్తా. ఈ యాజమాన్యం మద్రాస్‌లో ఉంటుంది. మా మామ దోస్త్ అయినా, నా దోస్త్ అయినా రైతులే మాకు ముఖ్యం. అందరినీ తీసుకువచ్చి ఫ్యాక్టరీకి అడ్డుగా పడుకుంటా. లేకుంటే నేనొక్కడినే అడ్డుకుంటా. అంతేకాదు రైల్వే ట్రాక్ నిర్మాణం సవ్యంగా చేపట్టాలి. సాంకేతిక పరంగా 18 పిల్లర్లు వేసి నిర్మించకుంటే సరకు రవాణా ఎట్లా జరుగుతుందో చూస్తా. వెంటనే ఈ ట్రాక్‌ను తొలగించి కొత్త ట్రాక్ నిర్మించాలి.. అంటూ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అల్టిమేటం జారీ చేశారు.

చెట్టినాడ్ నిర్వాకం సంగెంకలాన్‌కు పెనుశాపం

ఊరంతా మునిగిపోవడంతో మూటముల్లె తీసుకుని సురక్షిత ప్రాంతానికి వెళుతున్న బాధితుడు

- సిమెంట్ ఉత్పత్తులు తరలించేందుకు లోపభూయిష్టంగా రైల్వేట్రాక్
- 18 పిల్లర్లకు బదులు మూడింటితో సరి
- ట్రాక్‌కు ఇరువైపులా కట్టలు నిర్మాణం
- ఇటీవల వర్షాలకు 24 గంటలపాటు జలదిగ్బంధం
- ప్రవహించే మార్గం లేక గ్రామాన్ని ముంచేసిన వరద
- సర్వనాశనం అయిన వ్యవసాయ పొలాలు
- రైతులకు అపార పంటనష్టం

తాండూరు మండలం సంగెంకలాన్ గ్రామంలో వారం రోజుల క్రితం నీట మునిగింది. గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి రాలేదు. సమీపంలో గల చెట్టినాడ్ సిమెంట్స్ యాజమాన్యం ఇటీవల రైల్వేట్రాక్ నిర్మించింది. సిమెంట్ ఉత్పత్తులను తరలించేందుకు ర్యాక్‌ను ఈ మార్గం గుండా రవాణా చేయనున్నారు. అయితే, సంగెంకలాన్ లోతట్టు ప్రాంతమైనందున రైల్వేట్రాక్‌కు 18 పిల్లర్లు వేసి నిర్మించాల్సి ఉండగా కేవలం 3 పిల్లర్లే వేశారు. ఇరువైపు చెర్వు కట్ట మాదిరిగా నిర్మించారు. దాంతో వర్షపు నీరు వెళ్లేందుకు మార్గం లేక గ్రామంలోకి చేరాయి. వారం రోజుల క్రితం కురిసిన వర్షానికి వరదనీరు వెళ్లేందుకు మార్గం లేక చాలా ఇండ్లలోకి చేరాయి. ఆందోళన చెందిన ప్రజలు తట్టాబుట్టా పట్టుకొని ఎత్తైన ప్రాంతానికి వెళ్లారు. 24 గంటల తర్వాత వరద ఉధృతి తగ్గడంతో మళ్లీ ఇళ్లకు చేరుకున్నారు. రైతుల వ్యవసాయ పొలాలు కూడా నీటమునిగి పంట నష్టం వాటిల్లింది. ఈ దయనీయ పరిస్థితికి చెట్టినాడ్ సిమెంట్స్ యాజమాన్యమే కారణమంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలంటూ ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డిని ఆశ్రయించారు.

ఊరంతా నట్టేట మునగటానికి కారణమైన రైల్వేట్రాక్

ఇళ్లలో ఉండే యోగ్యం లేక సంగెంకలాన్ గ్రామస్తుల వరద పాట్లు

ఆమె పంచ్ కొడితే పతకాలే

బాక్సింగ్ పోటీలో విజయ సంకేతాన్ని ప్రదర్శిస్తున్న భవ్యతేజిని

భవ్యతేజినిని అభినందిస్తున్న దృశ్యం

షాద్‌నగర్, అక్టోబరు 14, ప్రభాతవార్త : చూడ్డానికి పల్లెనించే వచ్చింది.. కానీ యుద్ధానికి దిగేసరికి చూసే వాళ్లకు పులి పిల్లలా కనిపిస్తుంది. కొదమసింహంలా గర్జిస్తుంది. ఆ చిన్నారి పంచ్ కొడితే పతకాలు జాలువారాల్సిందే. చిన్నతనం నుంచి యుద్ధ విద్యల పట్ల ఆసక్తిని పెంచకోవటమే కాకుండా..కరాటే పోటీల్లో ఎల్లో బెల్టు సాధించిన అనుభవం ఆమెను బాక్సింగ్ పోటీలకు వెళ్లేలా చేసింది. కొందరుకు మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న భవ్య తేజిని ఈనెల 10 నుంచి 12 మధ్యన జరిగిన అండర్ 17 బాక్సింగ్ పోటీలలో విశేష ప్రతిభను చాటి అందరి చేఆ భళా.. అని పించుకుంది. హనుమకొండలో జరిగిన బాక్సింగ్ పోటీలలో రెండు బంగారు పతకాలు, ఒక వెండి పతకాన్ని సాధించి బాలుర కంటే బాలికలు ఎందులోనూ తీసిపోరని నిరూపించింది. ఈ సందర్భంగా వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో ఆమెను ఘనంగా సన్మానించారు. అతి చిన్న వయసులో ఈ ఘనతను సాధించిన చిన్నారిని గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందిస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన జిల్లెల్ల జంగయ్య కుమార్తె భవ్య తేజినికి ఈ రంగంలో మంచి భవిష్యత్తు అందాలని వారు ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

రాకమ్మ ఆనవాళ్లు కనుమరుగేనా?
ట్రిపులార్‌లో ఆలయ ఉనికి ప్రశ్నార్థకమవుతుందని ప్రచారం

ఆందోళనలో రాకమచెర్ల గ్రామస్తులు-పాత అలైన్‌మెంట్ ప్రకారమే నిర్మించాలని డిమాండ్

రాకమాంబ (రాకమ్మ) దేవాలయం

(పూడూరు, ప్రభాతవార్త)

కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నిర్మిస్తున్న రీజినల్ రింగురోడ్డు పనుల కారణంగా రాకంచెర్ల పేరుతో ఉన్న రాకమాంబ దేవాలయం కనుమరుగు అవ్వనుందా?.. ఇంతకాలం గ్రామస్తుల విశ్వాసానికి పునాదిగా ఉన్న ఈ దేవత రహదారి నిర్మాణానికి అడ్డు అవుతుందా?.. అయితే ఆలయాన్ని తొలిగించేస్తారా?.. ఇవే ఇప్పుడు పూడూరు మండలం రాకమచెర్ల గ్రామస్తులను కలవరపరుస్తున్న ప్రశ్నలు.. ఇదే జరిగితే ఇంతకాలం తాము ఆరాధించిన సాక్షిగా అమీతుమీ తేల్చుకుంటామని వారు అధికారులకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

పూడూరు మండలం రాకమచెర్ల యోగానంద లక్ష్మీనర్సింహ్మస్వామి దేవస్థానం కొలిచినవారికి కొంగుబంగారంగా ప్రసిద్ధిగాంచినది. అన్నమయ్య సంకీర్తనలకు ఎంత ప్రాచుర్యముందో రాకమచెర్ల వెంకటదాసులవారు శ్రీ తిరుమలనాథస్వామి (యోగానంద లక్ష్మీనర్సింహ్మస్వామి) వారిపై రచించిన సంకీర్తనలకు కూడా అంతే ప్రాచుర్యంలో ఉన్నాయని భక్తుల విశ్వాసం. ఈ పుణ్యక్షేత్రం రాజధాని హైద్రాబాద్‌కు 60 కిలోమీటర్ల దూరంలో పూడూరు మండలం రాకమచెర్ల వద్ద ఉంది.

హైద్రాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై రాకమచర్ల గ్రామం నెలకొంది. ఇక్కడికి ప్రతిరోజు వందలాది భక్తులు వచ్చి శ్రీస్వామి వారిని దర్శించుకుంటారు. ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ పూర్ణమి నుండి వారంరోజులపాటు బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. అయితే ఈ ఆలయం ప్రక్కనే రాకమాంబ (రాకమ్మ) అనే దేవాలయం ఉంది. శ్రీయోగానంద లక్ష్మీనర్సింహ్మస్వామి దేవస్థానం నుండి రాకంచెర్ల గ్రామానికి వెళుతుంటే మార్గమధ్యలో కట్టపై ఉంది. స్వామివారి ఆలయానికి సమీపంలో పశ్చిమ దిశలో ముచుకుందా నది (గుండం) జన్మస్థానం ఉంది. ప్రస్తుతం ఈ నది (గుండం)లో శ్రీ తిరుమలనాథస్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు స్నానాలు ఆచరిస్తూ ఉంటారు. అదేవిధంగా శ్రీస్వామివారి బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత స్వామివారి ఉత్సవాలను నదిలో చక్రతీర్థతో ముగిస్తారు. అయితే రీజనల్ రిగురోడ్డును ఈ గ్రామం మీదుగా విస్తరిస్తారన్న ప్రచారం ఉంది.

ఇదే జరిగితే గుడి ఆనవాళ్లతో పాటు గ్రామానికి పుట్టుపేరుతో ఉన్న రాకమ్మ పేరు కూడా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని భక్తులు, గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రాకమ్మ దయవల్లే రోగాలు దూరం!

పూర్వం అటవీ ప్రాంతంలో ఉన్న ప్రస్తుత రాకంచెర్ల గ్రామం (గతంలో పేరులేని ఊరు)లో ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురై కొందరు ఇతర ప్రాంతాలకు వెళ్లితే మరికొందరు ఇక్కడే ఉండి బతుకు జీవుడా అంటూ బిక్కుబిక్కున జీవనం సాగించే వారట. ఇలా కొన్నిరోజులు గడిచిన తరువాత ఇలా అయితే లాభంలేదని ఓరోజు గ్రామస్తులు అందరు ఓ చోట కూర్చొని గ్రామం అంతా అనారోగ్యాలకు గురికావడానికి గల కారణంపై ఆరా తీస్తుండడంతో అందులో ఓపెద్దమనిషి తమ గ్రామం ప్రక్కన ఉన్న చెరువుకట్టపై రాకమ్మ దేవతను ప్రతిష్టించితే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని సలహా ఇచ్చారట. వెంటనే గ్రామస్తు లందరు తీర్మానించుకొని గ్రామం ప్రక్కనే ఉన్న చెరువు కట్టపై రాకమాంబ (రాకమ్మ) దేవతను ప్రతిష్టించగా, నాటినుండి ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారట. ఆ అమ్మవారి పేరు పైనే నాడు ఆ గ్రామానికి రాకమచెర్లగా నామకరణం చేయగా నేటికీ అదే పేరుతో పిలుస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు.

రాకమ్మ అనుగ్రహంతో వెంకటదాసు సంకీర్తనలు

శ్రీయోగానంద లక్ష్మీ నర్సింహస్వామి దేవస్థానానికి పచ్చిమ దిశలో ఉన్న ముచుకుందా నిది(గుండం)లో సుమారు 500 ఏండ్లకింద శ్రీతిరుమలనాథ స్వామివారి భక్తుడు శ్రీ వెంకటదాసులవారు ప్రతి రోజు స్నానం ఆచరించి తపస్సు చేసిన తరువాత శ్రీస్వామివారిని దర్శించుకొని శ్రీస్వామివారిపై సంకీర్తనలు రచించేవారట. అనంతరం తాను రచించిన కీర్తన మిగతా 2లో

స్వామివారి చక్రతీర్థంగా వినియోగించే ముచుకుందా నది (గుండం)

అబార్షన్ వికటించి..
యువతి మృతి
పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసంచేసిన హోంగార్డ్
అర్హత లేని ఆర్ఎంపి వైద్యురాలితో గర్భస్రావం
పరిస్థితి విషమించటంతో ప్రాణాలు కోల్పోయిన బాధితురాలు
హోంగార్డ్‌తోపాటు ఆర్ఎంపీ అరెస్ట్

రంగారెడ్డి అర్బన్, అక్టోబరు 14, ప్రభాతవార్త: ఓ హోంగార్డ్ ప్రేమ వలలో చిక్కుకుని నిలువునా మోసపోయింది. అంతేకాదు.. పెళ్లి పేరెత్తేసరికి అతగాడు గుట్టు చప్పుడు కాకుండా అబార్షన్ చేయించే క్రమంలో ప్రాణాలే కోల్పోయింది. ఈ విషాద ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాలమాకులలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..రంగారెడ్డి జిల్లా ఫరక్ నగర్ మండలం రాయికల్ గ్రామానికి చెందిన బ్యాగరీ మోనిక (29) ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రిపేర్ అవుతోంది. ఈ నేపథ్యంలో శంషాబాద్ ఫింగర్ ప్రింట్ టీంలో పనిచేస్తున్న హోంగార్డు మధుసూదన్ మోనికపై కన్నేశాడు. మాయమాటలు చెప్పి ఆమెతో పరిచయం పెంచుకున్నాడు. ఆ తర్వాత ప్రేమ పేరుతో వలేసి వశపర్చుకున్నాడు. పెళ్లి చేసుకుంటాన్న మాట నిలబెట్టుకోవాలని ఆమె ఒత్తిడి చేసినా .. ఈ వ్యవహారాన్ని ఏడేళ్లుగా కొనసాగిస్తూ దాటవేస్తున్నాడు. నాలుగు నెలల క్రితం గర్భవతి అని తెలియడంతో ఆమె గర్భాన్ని తొలగించటానికి శంషాబాద్ మండలం పాలమాకులలో ఎలాంటి అనుభవం లేని ఆర్ఎంపీ డాక్టర్ పద్మజ వద్దకు తీసుకెళ్లి అబార్షన్ చేయించాడు. ఆ సమయంలో తీవ్ర రక్తస్రావమవగా.. పరిస్థితి చేయిదాటుతుండటంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి మార్చాడు. అక్కడ చికిత్స పొందుతూ మౌనిక మృతి చెందింది. ఈ మేరకు మృతురాలి తల్లి జయమ్మ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు హోంగార్డు మధుసూదన్‌పై అత్యాచారం, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. మధుసూదన్‌కు సహకరించిన ఆర్ఎంపీ డాక్టర్ పద్మజాలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు.

మృతిచెందిన మౌనిక

హోంగార్డు మధుసూదన్, ఆర్ఎంపి వైద్యురాలు

గట్టుపల్లి శివారులో
రేవ్ జాతర!
ఎరువుల కంపెనీ ప్రతినిధుల సారథ్యంలో విందు..చిందు
ఉత్పత్తుల విక్రయాలను పెంచుకోవడానికి డీలర్లు, వ్యాపారులకు ఎర
పోలీసుల దాడుల్లో 60 మంది అరెస్ట్
అందులో 15 మంది యువతులు

మహేశ్వరం, అక్టోబరు 14, ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గట్టుపల్లి శివారులోని ఓ ఫామ్ హౌస్ రిసార్ట్‌లో రేవ్ పార్టీ ఉదంతం కలకలం సృష్టించింది. కే చంద్ర రెడ్డికి చెందిన రిసార్ట్‌లో ఎస్ఓటి పోలీసులు మంగళవారం రాత్రి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 60 మందిని అదుపులోకి తీసుకోగా.. వారిలో 15 మంది వరకూ యువతులు ఉన్నారని తెలుస్తోంది. ఈ రేవ్ పార్టీ నిర్వహించింది ఒక ప్రముఖ ఫర్టిలైజర్ కంపెనీగా పోలీసులు గుర్తించారు. తమ కంపెనీ ఉత్పత్తుల విక్రయాలను పెంచుకోవడానికి ఈ సంస్థలో పని చేస్తున్న డీలర్లను అమ్మకాలు కొనుగోలు చేస్తున్న కొంతమంది ప్రముఖ వ్యాపారులను ఉద్యోగులను రేవ్ పార్టీకి ఆహ్వానించినట్లు సమాచారం. రేవ్ పార్టీ నిర్వహించిన ఫార్మ్ హౌస్ కె.చంద్రారెడ్డికి చెందిందిగా గుర్తించారు. గత కొంతకాలంగా ఇక్కడ రేవ్ పార్టీలు.. అసాంఘిక కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు అందిన సమాచారంతో రాత్రి 8 గంటల ప్రాంతంలో రాచకొండ ఎస్ఓటి పోలీసులు ఫామ్ హౌస్ పై దాడులు నిర్వహించారు. మంగళవారం రాత్రి 10 గంటల తర్వాత కూడా దర్యాప్తు కొనసాగింది. నిర్వాహకులు సమాచారాన్ని ఎస్వోటీ పోలీసులు సేకరిస్తున్నట్లు తెలిసింది.

గుట్టపై బయల్పడిన గొల్లవాని విగ్రహం

వరదనీటి తిప్పలు తీర్చండి

....పనులు త్వరగా పూర్తి చేయండి

ఘట్‌కేసర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త: అవుషాపూర్‌లో వరదనీటి సమస్య కారణంగా ప్రజలు అవస్థలు పడుతున్నారని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి కోరారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్‌లో జాతీయరహదారి (163) సర్వీస్‌రోడ్డుపై పారుతున్న వరదనీటిని మంగళవారం జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ప్రాజెక్టు సంచాలకులు కీర్తి భరద్వాజ్‌తో కలిసి సుదర్శన్‌రెడ్డి పరిశీలించారు. వర్షాకాలంలో వరదనీటి కారణంగా సర్వీస్‌రోడ్డు నీటిమునిగి వాహనదారులకు, పాదచారులకు ఇబ్బంది కరంగా మారిందని ఆయన తెలిపారు. హైవేపై ఉండాల్సిన లైటింగ్ వ్యవస్థ పనిచేయకపోవడంతో రాత్రి సమయంలో మహిళలు, చిన్న పిల్లలకు అసౌకర్యంగా ఉందన్నారు. జాతీయరహదారి (163)పై చేపడుతున్నా, చేయాల్సిన అభివృద్ధి పనులను ఆయన పిడితో చర్చించారు. ఎన్‌టిపిసి చౌరస్తాలో అండర్‌పాస్ పనులను త్వరగా ప్రారంభించాలని కోరారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనుల్లో జాప్యం కారణంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని హైవే పై రోజురోజుకు వాహనాల రద్దీ అధికమై ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతుందన్నారు. జాతీయ రహదారిపై నెలకొన్న ట్రాఫిక్ దృష్ట్యా అవసరమైన పనులు చేపట్టి రహదారిపై ప్రయాణించే వారికి అసౌకర్యం కల్గకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన పిడికి విజ్ఞప్తి చేశారు. ఎన్‌హెచ్ఏఐ అధికారులు, సిబ్బంది, అవుషాపూర్ నాయకులు పాల్గొన్నారు.

రాకమ్మ ఆనవాళ్లు కనుమరుగేనా?

(మొదటి పేజీ తరువాయి)

సరియైనదా? కాదా? అని పక్కనే ఉన్న రాకమ్మ దేవాలయానికి వెళ్లి దేవతను దర్శించుకొని చూయించే వారట. ఆదేవత వెంకట దాసులవారు రచించిన కీర్తన సరియైనదే..అని నిర్ధారించి మరిన్ని కీర్తనలు రచించాలని ప్రోత్సహించేవారట. ఆమె ప్రోత్బలంతో వెంకటదాసులవారు సుమారు లక్షకీర్తనలు రచించగా,ప్రస్తుతం 500కీర్తనలే లభ్యమై శ్రీరాకచెర్ల వెంకటదాసులవారి సంకీర్తనల పుస్తకంగా ముద్రించబడి తెలంగాణలో ప్రాచుర్యంపొందుతున్నాయి.

తవ్వకాలలో బయల్పడిన గుట్టపై గొల్ల విగ్రహం

ఈ ప్రాంతంగుండా రీజనల్‌రింగు రోడ్డు నిర్మించే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగడంతో గతనెలలో ఆందోళనలకు గురైన గ్రామస్తులు, భక్తులు గుండం చుట్టూ జేసీబీలతో చదును చేశారు. అదే సమయంలో పక్కనే ఉన్నచిన్నపాటి గుట్టపై గొల్లవాని విగ్రహం బయల్పడింది. ఆ విగ్రహం గొల్ల వానిదిగా, శాపంతో గొర్లు బండరాళ్లుగా మారినట్లు తమ పూర్వీకులు తెలిపారని గ్రామస్తులు వివరించారు. రీజినల్ రింగురోడ్డు నిర్మాణం చేపడితే తెలంగాణలో ప్రాచుర్యం పొందిన శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహస్వామి పుణ్యక్షేత్రం చుటుప్రక్కల ఉన్న రాకమాంబ (రాకమ్మ)దేవాలయంతో పాటు, ముచుకుందానది, గొల్లవాని విగ్రహస్థానం, పోచమ్మగుడి ఆనవాళ్లు కనుమరుగయ్యే అవకాశం ఉందని, ఇట్టి రోడ్డును పాత అలైన్‌మెంట్ ప్రకారమే నిర్మించాలని లేని పక్షంలో తీవ్ర ఆందోళనలు చేపడతామని గ్రామస్తులు జాజుల అనీల్, అనీల్, సాయన్న,రామదాసు, దేవ్లానాయక్, జంగయ్య తదితరులు హెచ్చరించారు.

ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి

బిక్కు,బిక్కుమంటూ జీవినం



ప్రమాదస్థితికి చేరుకున్న హరిజన అభ్యుదయ బస్తీలోని క్వార్టర్స్

గోషామహల్,అక్టోబర్ 14 ప్రభాతవార్త: కూలడానికి సిద్దంగా బల్దియా క్వార్టర్స్‌లోనే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవనం సాగిస్తున్న క్వార్టర్స వాసులు అవి బూత్ బంగ్లాలా లేక బల్దియా క్వార్టర్స్ అని ప్రతి ఒక్కరని ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. నిజానికి అవి బల్దియా క్వార్టర్సే పూర్తిగా పెచ్చులూడి,విరిగి పోయిన గోడలతో ఏక్ష ణానైనా కూలిపోయే ప్రమాదముంది.ఇది ఎక్కడా కాదు పా త నగరంలోని చార్మినార్ నియోజక వర్గంలోని పురానా పూల్ డివిజన్ పరిధిలోని స్వామి వివేకనందనగర్ హరిజన అభ్యుదయ సంఘంబస్తీలోని బల్దియా క్వార్ట ర్స్‌ల దుస్థితి. బల్దియా క్వార్టర్స్ వాసులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకు ని జీవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. క్వార్టర్స్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా పాలకులు, అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదు.కనీస సౌకర్యా లు లేక అందులో జీవించే వారు సతమతమవుతున్నారు. శిధిలా వ్యవస్థకు చేరుకున్న క్వార్టర్స్‌లను కూల్చి వాటి స్థానంలో నూతన క్వార్టర్స్‌ను నిర్మించాలని ప్రజలు కోరు తున్నారు.ఇటివల కురిసిన భారీ వర్షాలకు క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న వారు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కు,బిక్కుమంటూ కాలం వెళ్లాతీశారు.1965 సంవత్స రంలో నిర్మించిన క్వార్టర్స్‌ను ప్రహారీగోడలు,రైలింగ్ కూలి పోతున్నాయి.దీ ంతో క్వార్టర్స్ వాసులు ముఖ్యంగా చిన్నపి ల్లలు తరుచగా రోగాలకు గురవుతున్నామని ప్రజలు ఆవేధ న వ్యక్తం చేస్తున్నారు.ఈ క్వార్టర్స్ చీకటి పడిందంటే ఒక బూత్‌బంగ్లాలను తలపిస్తుంది.ఇలాగే చూస్తూ ఊరుకుంటే పరిస్థితి విషమించే ప్రమాదముందని స్థానిక ప్రజలు, మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు.ఇటివల హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన,బహుదూర్‌పురా మండల రెవె న్యూ అధికారులతో కలిసి హౌజింగ్ బోర్డు,అధికారులు పురానా పూల్ స్వామివివేకనందనగర్,హరిజనబస్తీ మురికి వాడలను పరిశీలించారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం తగ్గిన చర్యలు తీసుకుని ఈ మురికివాడలలో కొత్త ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతున్నారు.1985 సంవత్సరంలో దివంగత నేత,ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ హాయంలో నిర్మిం చిన క్వార్టర్స్ కూడా ప్రమాదస్థితిలో మారినట్లు స్థానిక ప్రజలు వాపోతున్నారు.పెరుగుతున్న జనాభాఅనుగుణంగా కొత్తగా డబుల్ బెడ్ రూమ్ నిర్మించి ఇవ్వాలని స్థానిక ప్రజ లు ప్రభుత్వానికి విన్నవించారు.కార్పొరేటర్ సున్నం రాజ్ మోహన్ కూడా వినతిపత్రం సమర్పించారు. రేలింగ్ తోపా టు,కూలిపోవడంతోపాటు పెచ్చులూడిపోయాయని స్థానిక ప్రజలు వాపోయారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించిన స్వామివివేకనంద నగర్‌లో డబుల్ బెడ్‌రూమ్

ఎన్ఎఫ్‌బిఎస్ కింద బాధిత కుటుంబానికి రూ. 20వేలు ఆర్థిక సహాయం

..మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి

..తెల్ల రేషన్‌కార్డు కల్గి ఉన్న వారే అర్హులు

..కుటుంబ యజమాని మరణిస్తే బాధిత కుటుంబానికి చేయూత

మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 14 ప్రభాతవార్త: జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ఎఫ్‌బిఎస్) కేంద్ర సహాయంగ ఎన్ఎస్ఎపిలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు, వారి కటుంబ యజమాని ప్రధాన జీవనాధారులు మరణించిన సందర్భంలో కుటుంబ పోషణకు బాధిత కుటుంబానికి ఒకేసారి రూ.20వేలు ఆర్థిక సహాయంగ అందించటం జరుగుతుందని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి పేర్కొన్నారు. కుటుంబ జీవనాధారుడుపై ఆధారపడి ఉన్న జీవిత భాగస్వామి,మైనర్‌పిల్లలు, పెళ్లికాని కుమార్తెలు, ఆధారపడిన తల్లిదండ్రులు, మైనర్ సోదరులు,సోదరీమణులు కుటుంబంగా పరిగణిస్తూ బాధిత కుటుంబానికి ఒకేసారి 20వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందించనున్నట్లు తెలిపారు. తెల్లరేషన్‌కార్డు కల్గి ఉనన కుటుంబం మాత్రే ఎన్ఎఫ్‌బిఎస్ పథకం కింద అర్హత ఉన్న వితంతువు, లేదా మైనర్ పిల్లలను ఎస్సీ,ఎస్టీ గృహాలకు చెందిన కుటుంబాలు, మైనర్ పిల్లలు అనాధలుగా ఉన్న కుటుంబాలకు, ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది మైనర్ పిల్లలు వైకల్యంతో ఉన్న కుటుంబాలకు, ఒకే బిడ్డ ఆడపిల్ల అయిన కుటుంబాలకు, ఒకటి లేదా అంతకంటే ఎక్కువ మంది మైనర్ పిల్లలు అందరు బాలికలే ఉన్న కుటుంబాలకు ఆర్థికంగా వెనకబడిన కుటుంబాలకు, మైనార్టీలు, బిసి,ఒసివర్గాలకు చెందిన కుటుంబాలకు ఈ పథకం ద్వారా ప్రయోజనం కలుగుతుందని అన్నారు. అర్హులైన వారు పరిధిలోని మండల తహసీల్దార్ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకుని కేంద్ర ప్రభుత్వ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద లబ్ధి పొందాలని కలెక్టర్ మనుచౌదరి ఓ ప్రకటనలో సూచించారు.

అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్

శామీర్‌పేట, అక్టోబరు 14, ప్రభాతవార్త : అంతాయిపల్లిలోని అంగన్‌వాడి కేంద్రాన్ని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా సందర్శించి పరిశీలించారు. మంగళవారం శామీర్‌పేట మండలం లోని అంతాయిపల్లిలోని అంగన్‌వాడి కేంద్రాన్ని ఆమె సందర్శించారు. అంగన్‌వాడి సెంటర్‌లో పెయింటింగ్ వర్క్, ప్రీప్కూల్ యాక్టివిటీస్‌ను ఆమె పరిశీలించారు. అంగన్‌వాడి సెంటర్ బాగ పనిచేస్తుందని, ఈ కేంద్రం విషయంపై అంగన్‌వాడి టీచర్‌తో మాట్లాడటం, పిల్లలతో ముచ్చటించటం జరిగింది.ఈ కేంద్రం నిర్వాహణ ప్రగతిపై ఆమె ఆరా తీశారు. దీనిలో జిల్లా సంక్షేమ అధికారి శారద, పలువురు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా

రైజింగ్ విజన్-2047సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 14, ప్రభాతవార్త

తెలంగాణ రైజింగ్ విజన్-2047సర్వేలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు చెందిన ఉద్యోగులందరు పాల్గొనాలని సంబంధిత అధికారులు సూచించారు. తెలంగాణ రాష్ట్రాన్ని రానున్న రోజుల్లో అభివృద్ధి,సంక్షేమం రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్-2047 డాక్యుమెంట్‌ను రూపొం దిస్తుందని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగ రూపొందిస్తున్న విజన్-2047 డాక్యు మెంట్ తయారీలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టారు. అక్టోబరు 10వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రభుత్వ, ఎన్ఆర్ఐలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో ప్రతిఉద్యోగి పాల్గొని విలువైన సలహాలు, సూచనలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. సర్వేలో ఉద్యోగులు పాల్గొనటంతో పాటు ఈ సర్వే లింక్‌ను, క్యూఆర్‌కోడ్‌ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించ టంతో పాటు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులను జారీ చేసి సర్వేలో పాల్గొనాలని ఆదేశించారు.

రోడ్డు సౌకర్యం కావాలని రోడ్డెక్కిన పాపిరెడ్డినగర్‌కాలనీ వాసులు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త

రోడ్డుకబ్జాను అరికట్టి రోడ్డేయాలని నిరసన వ్యక్తం చేస్తున్న కాలనీ వాసులు

అరవైవేలమందికి పైగా నివాసముండే ఆ కాలనీలో రోడ్డుసదుపాయం సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఓ ప్లాట్ యజమాని రోడ్డును కబ్జాచేసి ప్రహారీగోడను నిర్మించటంతో కబ్జాకు గురైన రోడ్డును కబ్జావెరనుంచి కాపాడాలని కాలనీ వాసులు రోడ్డెక్కారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డినగర్ కాలనీ అధ్యక్షులు బద్దం కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు మంగళవా రం నిరసనకు దిగారు. ప్లాట్‌నంబర్ 1827 ఎదుట కాలనీవాసులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సంద ర్భంగా కాలనీ అధ్యక్షులు కొండల్‌రెడ్డి మాట్లాడుతూ.. పాపిరెడ్డినగర్‌కాలనీలో ప్రస్తుతం 50వేల నుంచి 60వేల వరకు ప్రజలు నివసిస్తున్నారని, మౌళిక సదుపాయాలలో భాగంగా కాలనీ వాసులకు సక్రమంగా రోడ్డు వసతి లేకపో వడంతో వాహనదారులకు, పాఠశాలలకు వెళ్లేందుకు స్కూ ల్ బస్సులకు, ఎమర్జెన్సీ తరుణంలో అంబులెన్సులు రావటానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఈ విషయమై పలుమార్లు జీహెచ్ఎంసీ అదికారులతో విన్న వించినా ఫలితంలేకుండా పోయిందని వాపోయారు. ము ఖ్యంగా ప్లాట్‌నంబర్ 1827 వారు రోడ్డును కబ్జాచేసి ప్రహారీగోడను నిర్మించి రోడ్డు నిర్మాణానికి అంతరాయాన్ని కల్పిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ఈ సమస్యపై 2020లో పలుమార్లు సంబంధిత అధికారుల కు కూడా వినతిపత్రాలను సమర్పించటం జరిగిందన్నారు. జీహెచ్ఎంసీ అధికారులు తూతూ మంత్రంగా పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారే కాని ఫలితం కనిపించలేదన్నారు. ఈసమస్యపై హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు విన్నవించుకోవడం కూడా జరిగిందన్నారు.

బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు అలీ మస్కతి

చార్మినార్,అక్టోబరు 14 ప్రభాతవార్త :



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెశిడెంట్ కె.తారక రామారావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు అలీ మస్కతి

హైదరాబాద్ పా తబస్తీ చార్మినార్ అసెంబ్లీ నియో జకవర్గం అలీజా కోట్ల ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అలీ మస్కతి మంగళ వారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెశిడెం ట్ కేటిఆర్ సమ క్షంలో బిఆర్ఎస్ లో చేరారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్‌లో చేరిన అలీ మస్కతి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీసెక్యూలర్ పార్టీ అని,కేసిఆర్ పాలనలో మైనార్టీలకు ఎన్నో పథకాలు లభిం చాయని తెలిపారు.పాతబస్తీ అలీజాకోట్లకు చెందిన అలీ మస్కతి టిడిపి తరుపున చార్మినార్ అసెంబ్లీ నియోజ కవర్గం నుంచి 2009లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడి పోయారు.దాదాపు ఇరవై రెండు సంవత్సరాలు పాటు టిడిపిలో కొనసాగిన అలీ మస్కతి పలు పదవులలో కొన సాగారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అలీ మస్కతి టిడిపికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.దాదాపు రెండు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో ఉన్న అలీ మస్కతి మంగళవారం బిఆర్ఎస్‌లో పార్టీలో చేరారు.బిఆర్ఎస్ తీర్థం పుచుకున్న అలీ మస్కతిని చార్మి నార్‌తో పాటు పాతబస్తీకి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు.

కష్టపడే వారికి పార్టీలో సముచిత స్థానం

: మాజీ కేంద్ర మంత్రి సి.పి.జోషి

సమావేశంలో ప్రసంగిస్తున్న కేంద్ర మాజీ మంత్రి సిపి జోషి

ముషీరాబాద్, అక్టోబర్ 14, ప్రభాతవార్త: కష్టపడి పనిచేసే వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని ఏఐసీసీ నా యకులు మాజీ కేంద్ర మంత్రి సి.పి.జోషి స్పష్టం చేశారు. మంగళవారం ముషీరాబాద్‌లోని ఆర్యవైశ్య భవన్‌లో సంఘటన్ సృజన్ అభియాన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుని ఎంపిక కోసం ముషీరాబాద్ నియోజక వర్గం కాంగ్రెస్ ఏ అండ్ బి బ్లాక్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోషి మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుని ఎంపికలో ఎలాంటి తారతమ్యాలు లేకుండా పార్టీని బలోపేతం చేసే వారికి అవకాశం ఇస్తామన్నారు. పోలింగ్ బూత్ స్థాయి నుంచి కష్ట పడి పనిచేసే వారే భవి ష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహిస్తారని అన్నారు. యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజలను పార్టీకి చేరు వయ్యేలా పార్టీ నాయకులు అంకిత భావంతో పనిచేయాల ని సూచించారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టా లంటే క్రింది స్థాయి నుంచి నాయకులు క్రమశిక్షణతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్నారని, ఆ యనకు అండగా మద్దతు కూడగట్టుకునే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుని ఎంపిక కోసం పార్టీ నాయకుల నుంచి అభిప్రా యాలను సేకరించారు. తమ విన్నపాలను వినతి పత్రం రూపంలో స్థానిక నాయకులు అందచేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, సమావేశం కోఆర్డినేటర్ పవ న్, ఏ అండ్ బి బ్లాక్ కమిటీ అధ్యక్షులు వి.డి.కృష్ణ, అంజి యాదవ్, యూత్ కాంగ్రెస్ సికింద్రాబాద్ జిల్లా ఉపాధ్య క్షులు సంఘపాక వెంకట్, మాజీ కార్పొరేటర్‌లు వాజిద్ హుస్సేన్, కల్పనాయాదవ్, డివిజన్ అధ్యక్షులు పెండం శ్రీనివాస్‌యాదవ్, నాయకులు పట్నం నాగభూషణంగౌడ్, లింగం గుప్తా, జి.గోవింద్, నర్సింగ్‌రావు, మేడి సురేష్‌కు మార్, లోకేష్‌యాదవ్, లింగాల శ్రీకాంత్‌గౌడ్, మహిళా నేతలు పాల్గొన్నారు.

నకిలీ పారా మెడికల్ డిగ్రీ కళాశాలల గుర్తింపును రద్దుచేయాలి

రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్



పారా మెడికల్ డిగ్రీ కళాశాలల విద్యార్థులతో ఆర్.కృష్ణయ్య

సైఫాబాద్, అక్టోబరు 14 ప్రభాతవార్త: రాష్ట్రంలో నకిలీ, గుర్తింపు లేని పారా మెడికల్ డిగ్రీ కళాశాలలను తక్షణమే మూసి వేయాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై త్వరలో సిఎం రేవంత్‌రెడ్డి, ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి, హెల్త్ సెక్రటరీకి విజ్ఞప్తి చేస్తామని ఆయన చెప్పారు. అంతర్జాతీయ అనుబంధ ఆరోగ్య నిపుణుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అలైడ్ హెల్త్‌కేర్ ప్రోఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'ది అనాటమీ ఆఫ్ అవేర్‌నెస్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించి ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. బోగస్ కళాశాలలు ఏర్పాటు చేసి నకిలీ సర్టిఫికేట్లు ఇస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకుని కష్టపడి చదివిన అసలైన విద్యార్థులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. కోర్సులు పూర్తి చేసిన వారు మానవ సేవే మాధ వ సేవగా భావించాలని, మానవతా దృక్పథంతో పేదలైన రోగులకు పారా మెడికల్ ఉద్యోగులు విశేషమైన సేవలు అందించి వారి ప్రాణాలను కాపాడాలని కోరారు. పారా డిప్లోమో కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు హాస్ట ల్స్, గురుకులాలను ఏర్పాటు చేయాలని, స్కాలర్‌షిప్‌లు చెల్లించాలని, ఫీజుల రీయంబర్స్‌మెంట్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆనేక పోరాటాలు చేసి విజయం సాధిం చడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. కళాశాలల్లో నష్ట పోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని, కట్టిన డబ్బు లు వాపస్ చేయించాలని, పారా మెడికల్ డిగ్రీ విద్యార్థుల కోసం ప్రభుత్వం ఉద్యో గ నోటిఫికేషన్ విడుదల చేయాల ని, పారా మెడికల్ డిగ్రీ విద్యార్థుల పెండింగ్ స్కాలర్‌షిప్ లను తక్షణమే విడుదల చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ నిరుద్యోగ జెఏసి ఛైర్మన్ నీల వెంకటేష్, అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్, ప్రశాతంత్‌కుమార్, శివరాం ప్రసాద్, ప్రో గ్రాం కో-ఆర్డినేటర్ డా.రజని, ఎం.రాము, వెంకటేష్, పగిళ్ళ సతీష్, నిఖిల్ పటేల్, రవియాదవ్, చిక్కుడు బాలయ్యముదిరాజ్ పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL- II
1st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD
O.A. No 763 /2025

Between:
M/s. ICICI Bank Ltd.,
Rep. by its Authorized Officer
...Applicant

M/s Sri Anjaneya Siri Lucky Agencies
Rep. by its Partners ...Defendants

To,
(D1) M/s Sri Anjaneya Siri Lucky Agencies Rep by Its Partners Sri Utlapally Ramesh & Smt. Kalyani Utlaplly, Plot No 24, Flat No. 301, Third Floor, Royal Arcade, Sy. No. 76, House No. 1-65/2/24, GHMC No. 1-90/2/G/30, Arunodaya Co-perative Housing Society, Serilingampally, Madhaour Ranga Reddy- 500081.
(D2) Sri Utlapally Ramesh, S/o Laxmaiah Utlapally, Sy.No. 283/21, Cheriyal Village And Gram, Medchal, Malkajjiri District, Hyderabad- 501 301.
(D3) Smt. Utlapally Kalyani W/o Sri Utlapally Ramesh Plot No 24, Flat No. 301, Third Floor, Royal Arcade, Sy. No. 76, House No. 1-65/2/24, GHMC No. 1-90/2/G/C/30, Arunodaya Co-perative Housing Society, Serilingampally, Madhaour - Ranga Reddy- 500 081.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

Please take the Summons in the Above O. A. Fild by the Applicant for Recovery of Rs. 3,87,42,229.14 Ps/- (Rs. Three Crores Eighty Seven Lakhs, Forty Two Thousand, Two Hundred Twenty Nine and Paise Fourteen Only) 08-07-2025 against the Defendants. The Hon'ble Tribunal Ordered Summons to you by Way of Paper Publication "Vaartha" Telugu Daily Newspaper Having Ranga Reddy Edition and Posted The matter on 17.11.2025.

In accordance with sub-section (4) of section 19 of the Act, you the defendants are directed as under:
1) To show cause within Thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
2) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial No. IIIA of the original application;
3) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
4) You shall not transfer by way of sale, lease or, except in the ordinary course of his business and properties specified or disclosed under serial number IIIA of the original application without the prior approval of the Tribunal;
5) You shall be liable to account for the sale proceeds realized by the sale of secured assets of other assets and properties in the ordinary course of the business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on 17.11.2025 at 10.30 A.M. at Debts Recovery Tribunal -II, 1st floor, Triveni Complex, Advocate duly an by Abids Hyderabad-500001, in person instructed as to why the relief prayed for should Not be granted.

Take Notice that in case of default the application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this the 08th Day of October, 2025.

Registrar
Debts Recovery Tribunal- II
1st Floor, Triveni Complex,
Abids, Hyderabad

మూసీనదిలో మునిగి యువకుడు మృతి

చార్మినార్,అక్టోబరు 14 ప్రభాతవార్త : తాగిన మైకంలో మూసీనదిలో ఈత కొట్టడానికి వెళ్లిన ఓ యువకుడు మృ తి చెందిన సంఘటన కామాటిపుర పోలీస్ స్టేషన్ పరిది. లో చోటు చేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం.... పాత బస్తీ ఉస్మాన్‌బాగ్ ప్రాంతానికి చెందిన మహ్మద్ ఫర్హాన్ (25) ప్రైవేట్ ఉద్యోగి.ఫర్హాన్ మంగళవారం అతని స్నేహితులైన హుస్సేన్,అక్రమ్‌తో కలిసి మూసినది వద్ద మద్యం సేవించారు.మద్యం మత్తులో ఉన్న మమ్మద్ ఫర్హా న్‌మూసీనదిలో ఈత కొట్టడానికి వెళ్లాడు.ఇద్దరు స్నేహి తులు చెప్పిన మహ్మద్ ఫర్హాన్ వినలేదు.ఈతకు వెళ్లిన మహ్మద్ ఫర్హాన్ మద్యం మత్తులో మూసీనదిలో పడి మృతి చెందాడు.సమాచారం అందుకున్న కామాటిపుర పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టు మార్టం కోసం ఉస్మానియా మా ర్చురికి తరలించారు.పోస్టు మార్టం అనంతరం బంధువు లకు మహ్మద్ ఫర్హాన్ మృత దేహాన్ని అప్పగించారు.ఈ కేసును కామాటిపుర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అక్కకి.. చెల్లెలు వీడియో పంపి బెదిరింపులు

- మధురానగర్ ఠాణాలో కేసు నమోదు

జూబ్లీహిల్స్, అక్టోబరు 14, ప్రభాతవార్తః

అక్కకు చెల్లెలు అసభ్య వీడియో పంపి బెదిరింపులకు పాల్పడిన ఒకరిపై మధురానగర్ ఠాణాలో కేసు నమోదైం ది. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. నల్గొండ జిల్లా ప్రాంతానికి చెందిన ఒక యువతి(28) ఒక బ్యాంకు లో ఉద్యోగిగా పనిచేస్తుంది. ఆమె సోదరి కొంత కాలంగా షేక్ ముబీన్ అనే వ్యక్తిని ప్రేమించింది. కుటుంబ సభ్యులు అంగీకరించకపోయినా వివాహం చేసుకోవడానికి తరువాత అంగీకరించారు. అనంతరం ముబీన్ తరుచూ యువతి తల్లిదండ్రులకు ఫోన్ చేసి అసభ్య పదజాలంతో దూషి స్తూ, బెదిరింపులకు దిగాడు. గత ఆరు సంవత్సరాలుగా వారి కుటుంబ సభ్యులను మానసికంగా వేధిస్తున్నాడు. ఈ క్రమంలోనే యువతికి, ముబీన్‌కు మధ్య విభేదాలు తలెత్తడంతో యువతి దూరంగా ఉండాలని నిర్ణయించుకొం ది. దీంతో ముబీన్ 'నిన్ను చంపేస్తా'నంటూ ఆమెను బెది రించాడు. తాజాగా 12న ముబీన్ తాను ప్రేమించిన యువతి సోదరికి అసభ్యకరమైన వీడియో పంపి 'ఇది నీ చెల్లెలు వీడియో.. ఇలాంటి వీడియోలు నా వద్ద చాలా ఉన్నాయి' అంటూ బెదిరించాడు. యువతి సోదరి ఫిర్యా దు మేరకు మదురానగర్ పోలీసులు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నారు.

చెట్టుకు ఉరివేసుకొని కార్మికుడు ఆత్మహత్య

జీడిమెట్ల, అక్టోబర్ 14, ప్రభాతవార్త

రాజీవ్ గాంధీ నగర్‌లోని కన

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి జాతీయ ఉపాధి హామీ పథకం అనుసంధానం

మాజీ సర్పంచ్ బి. అంజయ్య, రఫీఖ్ అహ్మద్ పటేల్

కేశంపేట, అక్టోబరు 14, ప్రభాతవార్త : మండలంలోని సంతాపూర్ గ్రామంలో దొరాటి మాధవి భర్త దొరాటి రమేష్ లబ్ధిదారులకు మంజూరైంది. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాజా మాజీ సర్పంచ్ బి. అంజయ్య, రఫీఖ్ అహ్మద్ పటేల్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతిల్లు ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్కార్ తొలి విడతలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్లను మంజూరు చేసింది. ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నదని అన్నారు నిర్మాణ ఖర్చులు పెరిగిపోవడంతో లబ్ధిదారులకు సాయం చేసేందుకు అనేక నిర్ణయాలు తీసుకుంటుంది. తక్కువ ధరకే ఇసుక సరఫరా చేయడం, లోన్లు ఇప్పించడం వంటి పనులు చేస్తూ లబ్ధిదారులపై ఆర్థిక భారం తగ్గించేందుకు రేవంత్ సర్కార్ కృషి చేస్తుందని అన్నారు ఈక్రమంలో తాజాగా ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రముఖ వ్యాపారవేత్త ఫహీం, అహ్మద్ బిన్ జాబ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న మాజీ సర్పంచ్ అంజయ్యతదితరులు

నేడు కార్తీక మాసం మాల ధారణ మహోత్సవం

షాద్‌నగర్, అక్టోబరు 14, ప్రభాతవార్త : కార్తీక మాస మహోత్సవం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిస్తున్నట్లు శ్రీ శివమారుతి గీత అయ్యప్ప మందిర కమిటీ అధ్యక్షుడు లష్కర్ ఆంజనేయులు మంగళవారం తెలిపారు. గురుస్వామి శ్రీ గిరీష్ సతీషన్ నాయర్ సమక్షంలో అయ్యప్ప మాలధారణ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. అయ్యప్ప భక్తులు మాలధారణను ప్రారంభించే రోజు కూడా ఇదేనని, పట్టణంలోని శ్రీ శివమారుతి గీతా అయ్యప్ప మందిరంలో జరిగే కార్తీకమాస ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బిసి సంఘాల జేఏసీ బంద్‌ను విజయవంతం చేయాలి

మేడ్చల్, అక్టోబర్ 14. ప్రభాతవార్త : బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 18న నిర్వహించే తెలంగాణ బంద్‌ను విజయవంతం చేయాలని బిసి సేన విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు గోదా అరుణ్ యాదవ్ కోరాడు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంపై హైకోర్టులో స్టే విందడంతో బిసి రిజర్వేషన్ల సాధనలో ఐక్యంగా ఉద్యమించేందుకు ఏర్పాటు చేసుకున్న తెలంగాణ బిసి సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ (జేఏసీ) బంద్‌కు తీర్మాణం చేసిందని తెలిపాడు. జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 13న తలపెట్టిన రహదారుల దిగ్బంధం, 14న తలపెట్టిన తెలంగాణ బంద్‌ను వాయిదా వేస్తూ ఉమ్మడిగా ఈ నెల 18న తెలంగాణ రాష్ట్ర బంద్ జరపాలని జేఏసీ ఏకగ్రీవ నిర్ణయం తీసుకుందని అన్నాడు. ఈ బంద్‌తో తెలంగాణలో బిసిల సత్తా చాటేందుకు కార్యాచరణ ప్రకటించి బిసిల బలమేందో గల్లీ నుంచి ఢిల్లీ దాకా సెగ పుట్టించే విధంగా తీర్మానం చేశారని, ఈ బంద్‌లో ప్రతి బిసి పాల్గొని విజయవంతం చేయాలని కోరాడు.

రీజనల్ రింగ్ రోడ్ అలైన్ మెంట్‌ను వెంటనే మార్చాలి

సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

మాజీ ఎంపీపీ సి ఎల్ శ్రీనివాస్ యాదవ్

తలకొండపల్లి, అక్టోబర్ 14. ప్రభాతవార్త : రీజనల్ రింగ్ రోడ్ అలైన్ మెంట్ మార్చి మొదట ప్రతిపాదించిన అలైన్మెంట్ ని అమలు చేయాలని సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య ,మాజీ ఎంపీపీ సి ఎల్ శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు.మంగళ వారం నాడు తలకొండపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుమ్మడి కురుమయ్య అధ్యక్షతన రీజనల్ రింగ్ రోడ్ భూ నిర్వాసితుల రిలే నిరాహార దీక్ష కొనసాగించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...వందల ఎకరాలు ఉన్న భూస్వాముల భూములను కాపాడడం కోసం పేద సన్న చిన్న కారు రైతుల భూములను రీజనల్ రింగ్ రోడ్డు పేరుతో ఆక్రమించుకోవడం దౌర్జన్యమని... కావాలనే పేద రైతుల భూములను కోల్పోయేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అలైన్మెంట్ మార్చిందని తక్షణమే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముగాసే విధంగా అలైన్మెంట్ ప్రతిపాదించారని తెలిపారు. ఇందులో ఎమ్మెల్యే పాత్ర లేకుంటే తక్షణమే భూ బాధిత రైతులను కలిసి వారికి భూ భరోసా ఇచ్చి వారి పక్షాన నేనున్నానని అంటూ బహిరంగంగా ప్రెస్ మీట్ నిర్వహించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల ప్రభుత్వం అని పేదల ప్రభుత్వమని చెబుతూనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పేద రైతుల భూములను లాక్కోవడం దౌర్జన్యమని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 2013 భూ సేకరణ చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా మొదట ప్రతిపాదించిన అలైన్మెంట్ ని అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూ నిర్వాసితులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

ఈదీక్ష కార్యక్రమంలో ఆమనగల్ పార్టీ మండల కార్యదర్శి పిప్పల శివశంకర్ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కానుగుల వెంకటయ్య ,దుబ్బ చెన్నయ్య ,జినుకుంట్ల దైవానందం, కొమ్ము చెన్నయ్య ,తోగరి పోచయ్య , కొట్ర మల్లేష్ ,జంగారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ గడిగ వెంకటస్వామి మాజీ ఎంపిటిసి బండారు లక్ష్మయ్య భూ పోరాట కమిటీ అధ్యక్షులు దుడ్డు పరమేష్ మరియు భూ నిర్వాసిత రైతులు మల్లేష్ (మాజీ ఉపసర్పంచ్) యాదగిరి నవీన్ మాధవరెడ్డి యాదయ్య రాజు ధర్మారెడ్డి సుధాకర్ మహేష్ వెంకటయ్య పాల్గొన్నారు.

గోదాం నిర్మాణానికి 10 ఎకరాల భూమి కేటాయింపు

దుద్యాల్, అక్టోబర్ 14, ప్రభాతవార్త: మండల కేంద్రంలో ధాన్యం నిల్వల కొరకు గోదాం ఏర్పాటుకు 10 ఎకరాల ప్రభుత్వం భూమినితహసీల్దార్ కిషన్ మంగళవారం కేటాయించారు. రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ రిజినల్ మేనేజర్ వేణుగోపాల్, మేనేజర్ విజయ్ కుమార్ లు తహసీల్దార్ తో కలిసిన దుద్యాల్ ండి లగచర్ల గ్రామానికి వెళ్లే మార్గంలో కృష్ణగిరి దేవాలయం సమీపంలో సర్వే నంబర్ 191లో 10 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిశీలించి హద్దులు నిర్ధారించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలకు అ నువుగా ప్రధాన వారికి అ నుకుని ఉండడంతో ఇదే అ ఎనైనదిగా గుర్తించి ఎంపిక చేశారు. దీంతో అందుకు సంబందించిన దృవీకరణ పత్రం ఎ తహసీల్దార్ గిడ్డంగుల కార్పొరేషన్ అధికారులకు అందించారు. త్వరలోనే గోదాం నిర్మాణ ప నులు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నవీన్ కుమార్, రెవె న్యూ కార్యాలయ సిబ్బంది నర్సిములు, గిడ్డంగుల కార్పొరేషన్ జిల్లా కార్యాలయ సిబ్బంది మహేశ్ కుమార్, కొడంగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేర్గు వెంకటయ్య, నాయకులు శ్రీశైలం గౌడ్, ఖాజా, సత్యనారాయణ

ఉత్కృష్ట అవార్డుకు హోంగార్డు మూలి కృష్ణ ఎంపిక

డిజిపి ద్వారా ఉత్కృష్ట పథకాన్ని అందుకుంటున్న మూలి కృష్ణ

యాచారం, అక్టోబరు 14, ప్రభాతవార్త : సత్యం, న్యాయం, ధర్మం కనిపించే ఈ మూడు సింహాలు చట్టానికి ప్రతీకలైతే కనిపించని ఆ నాలుగో సింహమే పోలీస్ అంటారు. పువ్వు పుట్టగానే పరిమళించిందన్న చందంగా అతి సామాన్య కుటుంబంలో పుట్టిన రంగారెడ్డి జిల్లా యాచారం మండలం కురుమిద్ద గ్రామానికి చెందిన మూలి కృష్ణ చిన్న వయసులోనే పోలీస్ హోంగార్డు వృత్తిలో చేరి శాంతి భద్రతల పర్యవేక్షణలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజలకు సేవలు అందించారు. వృత్తిని ఆరాధ్య దైవంగా భావించిన మూలి కృష్ణ విధుల్లో ఉత్తమ సేవలను గుర్తించిన ప్రభుత్వం కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ద్వారా ఉత్కృష్ట పథకం ఉత్తమ సేవా పురస్కారం అందజేసింది. ఈ పురస్కారం మెడల్ ను తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మంగళవారం మూలి కృష్ణకు అందజేసి అభినందించారు. ప్రజలకు సేవలందిస్తున్న యావత్ పోలీస్ లోకానికి హోంగార్డు మూలి కృష్ణ స్వీకరించిన అవార్డు ఆదర్శం కాగలదని పేర్కొన్నారు. పలు సందర్భాల్లో విధుల్లో చాకచక్యంగా వ్యవహరించినందున ఈ పురస్కారం లభించిందని తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ కురుమిద్ద గ్రామ ప్రజలతో పాటు, స్నేహితులు, బంధువులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించి వృత్తిలో ప్రతిభ కనబరుస్తూ, సుదీర్ఘ కాలంగా హోంగార్డుగా బాధ్యతాయుతంగా పనిచేస్తూ అందరికీ కృష్ణ ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసిస్తున్నారు. ప్రభుత్వం తన వృత్తి సేవలను గుర్తించి అందించిన పురస్కారంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని మూలి కృష్ణ చెప్పారు. విధుల్లో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తామని అన్నారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం తాము ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఉత్కృష్ట పథకం అందిస్తున్నందుకు పోలీస్ శాఖ ఉన్నత అధికారులకు మూలి కృష్ణ ధన్యవాదాలు తెలిపారు.

కానిస్టేబుల్‌ను అభినందిస్తున్న ఎస్ఐ యాదగిరి

పోలీసులకు ప్రోత్సాహకం అందజేత

దుద్యాల్, అక్టోబర్ 14, ప్రభాతవార్త: తప్పిపోయిన మహిళల ఎ పట్టుకున్న కేసులో దుద్యాల్ పోలీసు స్టేషన్ సిబ్బందిలో ఇద్దరికి రివార్డు లబించింది. వివరాలు మండల పరిధిలోని పోలేపల్లి గ్రామానికి చెందిన కొత్తూర్ బాలమణి ఈ నెల 5న తప్పిపోయింది. కుటుంబ సభ్యులు ఇచ్చిన పోలీసులకు పిర్యాదు చేశారు. దీంతో దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు రెండు రోజుల క్రితం ఆమే అచూకి తెలుసుకుని వారి కుటుంబకు అప్పగించారు. ఈ కేసులో చకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్లు అమృత, శంకర్ ల ఎస్సై యాదగిరి అభినందించారు. వారు ఇరువురికి చెరో రూ.1వేయి ప్రోత్సహకాన్ని మంగళవారం అందించారు.

అందుబాటులో సబ్సిడీ వేరుశనగా విత్తనాలు..

దుద్యాల్, అక్టోబర్ 14, ప్రభాతవార్త: ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వేరు శనగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు తీసుకోవాలని వ్యవసాయ అధికారులు వెళ్లడించారు. మంగళవారం మండల పరిధిలోని పోలేపల్లి క్లస్టర్ పరిధిలోని హకీంపేట్ రైతు వేధికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖకు సంబందించిన అధికారులు మాట్లాడారు. ప్రస్తుతం వేరు శనగా వంట విత్తుకునే సమయం కావడంతో ప్రభుత్వం సబ్సిడీ వేరు శనగా విత్తనాల ఎ మండల కేంద్రాల్లో అందుబాటు ఉంచామన్నారు. కావల్సిన రైతులు మండల వ్యవసాయ అధికారుల ఎ సంప్రదించాలని సూచించారు. రైతు నేస్తం కార్యక్రమానికి హాజరైన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అవుటి శేఖర్, హకీంపేట్ శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ.. మండలానికి వస్తున్న సబ్సిడీ విత్తనాలు ఆర్హులైన రైతుల ఎ గుర్తించి వారికే ఇవ్వాలని సూచించారు. పంటలకు సంబందించిన సమాచారాన్ని గ్రామాల్లో రైతులకు అందించాలన్నారు. ఎరువుల వినియోగం, మండల పిచికారి వంటి సమాచారాన్ని రైతులకు అందించాలని చూవించారు. ఇది వరకు మండలానికి వచ్చిన విత్తనాల వివరాలు ఇవ్వాలని వ్యవసాయ అధికారుల ఎ కోరారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మేర్గు వెంకటయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రవి నాయక్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోలేపల్లి ఎల్లమ్మను దర్శించుకున్న గ్రామీణ బ్యాంకు అధికారులు..

దుద్యాల్, అక్టోబర్ 14, ప్రభాతవార్త: మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలో స్వయంభుగా వెలిసిన ఎల్లమ్మ దేవత ఎ తెలంగాణ గ్రామీణ బ్యాంకు జిల్లా అధికారులు మంగళవారం దర్శించుకున్నారు. వారిని ఆలయ ఈవో రాజెందర్ రెడ్డి సాదారణంగా ఆహ్వానించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం బ్యాంకు ఖాతాకు క్యూఆర్ కోడ్ ఇవ్వమని బ్యాంకు అధికారుల ఎ ఈవో కోరగా వెంటనే స్పందించి త్వరలోనే ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు శీల, చిన్న, సాయి సంపత్ రెడ్డి, శేఖర్, ఆలయ చైర్మన్ జయరాములు తదితరులు ఉన్నారు.

ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో సిసికెమెరాలు ఏర్పాటు

దుద్యాల్, అక్టోబర్ 14, ప్రభాతవార్త: మండల పరిధిలోని పోలేపల్లి ఎల్లమ్మ దేవాలయం ఆవరణంలో మంగళవారం సిసికెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో రాజెందర్ రెడ్డి, ఆలయ చైర్మన్ జయరాములు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్శన నిమిత్తం దేవాలయానికి వేలాది మంది భక్తులు వస్తుంటారు. మహిళలు విలువైన ఆభరణాలు ధరించి దర్శననిమిత్తం వస్తుంటారు. ఆలయం ముందు వాహనాలు నిలిపి వెళ్తుంటారు. కావున వాటిని రక్షణ సిసి కెమారాలే అని భావించి భక్తులు రద్దీగా ఉంటే ఆలయం ముందు రెండు కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీసీ కెమెరాల వల్ల దొంగతనాలు చోటు చేసుకునే అవకాశం లేదన్నారు. కెమెరాల ఎ చూసి దొంగలు అక్కడి నుండి పారిపోయే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా టపాకాయల షాపులు ఏర్పాటు చేస్తే.....

చట్ట రీత్య కఠిన చర్యలు

..జీనోమ్‌వ్యాలీ సిఐ.గోపగాని గురువయ్య

..16వ తేదీలోపు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు చేసుకోవాలి

శామీర్‌పేట, అక్టోబరు 14, ప్రభాతవార్త: దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలికంగా టపాకాయల దుఖాణాలు ఏర్పాటు చేసుకునే వారు తప్పనిసరిగా లైసన్స్ కల్గి ఉండాలని, పర్మిషన్స్ కోసం ధరఖాస్తులను స్వీకరించటం జరుగుతుందని జోనోమ్‌వ్యాలీ సిఐ గోపగాని గురువయ్య తెలిపారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలలో భాణసంచా అమ్మ కాలకు దుకాణాదారులు 16వ తేదీలోపు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. ముందస్తు అనుమతులు లేకుండా టపా కాయల షాపులు ఏర్పాటు చేస్తే చట్ట రీత్య కఠిన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. నిబంధనలు పాటించని వారి ధరఖాస్తులు తిరస్కరించబడుతాయని ఆయన అన్నారు. మరిన్ని వివరాలకు జీనోమ్‌వ్యాలీ పోలీస్‌స్టే షన్‌లో సంప్రదించాలని సిఐ గురువయ్య సూచించారు.

సిఐ.గోపగాని గురువయ్య

తాత్కాలిక దుకాణాల కోసం అనుమతులు పొందాలి

శంకర్‌పల్లి, అక్టోబరు 14, ప్రభాతవార్త: దీపావళి సందర్భంగా ఎవరైతే తాత్కాలికంగా బాణా సంచా దుకాణాలు పెట్టాలనుకుంటున్నారో కచ్చితంగా పోలీస్ వెబ్ సైట్ లో ఆన్లైన్ ద్వారా అప్లికేషన్ పెట్టుకోవాలని శంకర్పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. అప్లికేషన్ పెట్టుకుండా, అనుమతి లేకుండా షాపులు పెడితే చట్ట పరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని గ్రహించి వ్యాపారస్తులు అనుమతులు పొందాలని సూచించారు.

శంకర్పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్

నేడు ఎదులాబాద్‌లో గాలికుంటు నివారణ టీకాలు

ఘట్‌కేసర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తామని ఘట్‌కేసర్ మండల పశువైద్యాధికారిణి పద్మిని తెలిపారు. ఎదులాబాద్ పశు ఆరోగ్య ఉపకేంద్రం ఆవరణలో ఉదయం 8:30 గంటలకు జరిగే ఎఫ్ఎమ్‌డి టీకా పంపిణీ ప్రారంభిస్తామని పశుపోషకులు తమ ఆవులు, గెదేలకు టీకాలు వేయించాలని ఆమె సూచించారు. గాలికుంటూ వ్యాధి సోకితే పాడిపశువుల్లో పాల దిగుబడి తగ్గుతుందని వాటికి సకాలంలో టీకాలు వేయించి నివారించాలని ఆమె పేర్కొన్నారు.

దుర్గగుడి బోర్డు సభ్యులు హరికృష్ణకు సన్మానం

హరికృష్ణను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

ఘట్‌కేసర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త: విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులుగా నియమితులైన హరికృష్ణను మంగళ వారం ఘట్‌కేసర్ టిడిపి నాయకులు కలిశారు. ఐటిడిపి మాజీ అధ్యక్షులు హరికృష్ణను ఆంధ్రప్రభుత్వం దుర్గ గుడి సభ్యులుగా నియమించ డంతో తెలుగుదేశంపార్టీ నాయకులు ఆయన నివాసానికి వెళ్లి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గ టిటిడిపి ఇంచార్జ్ సుంకరి వెంకటేశ్, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు వేముల సంజీవగౌడ్, ప్రధానకార్యదర్శి టి.మహేశ్ బాబు, పోచారం మున్సిపల్ అధ్యక్షులు సామల జగన్మోహన్‌రెడ్డి, నాగారం మున్సిపల్ అధ్యక్షులు కొండా జంగారెడ్డి పాల్గొన్నారు.

పుస్తెలతాడు అపహరణ

శంకర్‌పల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త: ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళపై బ్యాట్ తో దాడి చేసి కంట్లో కారంపొడి చల్లి మెడలో ఉన్న పుస్తెలతాడు లాక్కొని వెళ్లిన ఘటన శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది . పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుంబారి సిద్ధారెడ్డి అనే వ్యక్తి హోటల్ నిర్వాహకుడు హోటల్ సమీపంలోని ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. ఉదయం హోటల్లో పని ముగించుకున్న అనంతరం భార్య వారి పిల్లల కోసం వంట చేసేందుకు ఇంటికి వెళ్లింది. ఎంత కు భార్య లంచ్ బాక్స్ తో రాక పొవడంతో మధ్యాహ్నం సమయంలో భార్యకు ఫోన్ చేశాడు. భార్య ముందు ఫోన్ లిఫ్ట్ చేయలేదు. కొద్ది సేపటి తరువాత భార్య ఫోన్ చేసి ఓ గుర్తు తెలియని వ్యక్తి దాడి చేసి పుస్తెలతాడు తెంచుకెళ్లినట్లు తెలిపింది. విషయం తెలిసిన సిద్ధారెడ్డి వెంటనే ఇంటికి వెళ్లి చూడగా భార్య తలకు గాయమై రక్తం కారుతుంది. భార్య చెప్పిన విషయాన్ని తెలుసుకున్న సిద్ధారెడ్డి దుండగుడు పారిపోయిన దారిలో వెళ్ళగా సమీపంలోని వాటర్ వాష్ దగ్గర ఓ వ్యక్తిని ప్రవీణ్ అతని పనివారు పట్టుకున్నారు. అతని దగ్గర బ్యాగులో మంకీ క్యాప్, కారంపొడి ప్యాకెట్ ఇతర వస్తువులు దొరకడంతో దొంగతనానికి పాల్పడింది అతనే అని నిర్ధారించుకున్నారు. అతని పోలీస్ స్టేషన్లో అప్పగించారు. గాయపడిన సిద్ధారెడ్డి భార్యను స్థానికులు ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నారు. అతను సిద్ధారెడ్డి హోటల్ ఎదురుగా అద్దెకు ఉండే వాసిగా గుర్తించినట్లు తెలిసింది. పోలీసులు నిందితుని నుంచి మూడున్నర తులాల బంగారు పుస్తెల తాడును స్వాధీనం చేసుకున్నారు. వెంటనే స్పందించి దొంగను పట్టుకున్న స్థానికులను శంకర్ పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ అభినందించారు.

అధ్యాపకులపై కక్షపూరిత చర్యలు మానుకోవాలి

-టిపిటిఎల్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నిరసన

ఏస్ కళాశాలలో నిరసన వ్యక్తం చేస్తున్న టిపిటిఎల్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు

ఘట్‌కేసర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త: అధ్యాపకులపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్న ఏస్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని టిపిటిఎల్ఎఫ్, ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశాయి. ఘట్‌కేసర్ మున్సిపల్ అంకుశాపూర్‌లోని ఏస్ కళాశాల ఆవరణలో మంగళవారం యాజమాన్య చర్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ.విజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఏలాంటి అర్హత లేని జెఎన్‌టియు అనుమతి లేని ఫ్యాకల్టీని నియమించుకొని విద్యాభోధన చేయడం, అర్హత ఉన్నట్లు వెబ్‌సైట్‌లో చూపించడం ఏస్ కళాశాల నిర్వాకమని యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొందరు అధ్యాపకులపై వచ్చిన ఆరోపణలపై సంబంధం లేని విభాగాల మొత్తం ఫ్యాకల్టీని ఏలాంటి నోటీస్ ఇవ్వకుండా విధుల నుంచి తొలగించడం అన్యాయమన్నారు. అధ్యాపకులకు, విద్యార్థులకు ఇబ్బందులు కల్గజేస్తున్న కళాశాల యాజమాన్యం సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.

ఈకార్యక్రమంలో టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమ్ము విజయ్‌కుమార్, మేడ్చల్ జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి కార్తీక్, ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, రాజేశ్, నీరజ్, గణేశ్, అభినవ్, సాయిదత్త, కిషోర్, అరుణ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ షెడ్డును తొలగించాలని ఫిర్యాదు

ఘట్‌కేసర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్ చౌరస్తాలో తన స్థలం ముందు ఏర్పాటు చేసిన అక్రమ షెడ్డును తొలగించాలని ప్లాట్ యాజమాని శివరాత్రి వెంకటేశ్ మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఎన్ఎఫ్‌సీనగర్ బస్టాప్ వెనక ప్లాట్‌నెంబర్ 3 తనకు చెందిన స్థలం కాగా ఏలాంటి అనుమతి లేకుండా తన ప్లాటు మందు షెడ్డు వేసి తనకు దారి లేకుండా చేశారని తెలిపారు. విచారణ జరిపి నియమ, నిబంధనల ప్రకారం అక్రమ షెడ్డును తొలగించి తనకు న్యాయం చేయాలని వెంకటేశ్ అధికారులను కోరారు.

అంగరంగ వైభవంగా శ్రీరేణుకా ఎల్లమ్మ కల్యాణోత్సవం

..పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తజనం
..ఘనంగా జరుగుతున్న 8వ వార్షికోత్సవ ప్రత్యేక పూజలు
..నేడు గౌడసంఘం ఆధ్వర్యంలో

శ్రీరేణుకా ఎల్లమ్మ భక్తులకు దర్శనం ఇచ్చిన దృశ్యం

శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారి కల్యాణోత్సవం ఘనంగా జరిగిన దృశ్యం.దీనిలో పాల్గొన్న భక్తజనం దృశ్యం

శామీర్‌పేట, అక్టోబరు 14,ప్రభాతవార్త: శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం అమ్మవారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. పెద్ద ఎత్తున భక్తజనం పాల్గొని శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని కల్యాణోత్సవంలో పాల్గొని పూజలు చేశారు. మంగళవారం శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో 8వ వార్షికోత్సవంను పురస్కరించుకుని దీనిలో భాగంగ శామీర్‌పేట గౌడ సంఘం వారితో పాటు అదే విధంగ యాస్కి కుటుంబాల వారి ఆధ్వర్యంలో శ్రీరేణుకా ఎల్లమ్మ కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. అమ్మవారి కల్యాణోత్సవంను పురస్కరించుకుని మంగళవారం ఉదయం గ్రామం నుంచి ఆలయంకు ఘటం తీసుక వెళ్లటం జరిగింది. అనంతరం భక్తుల కోలాహలంతో వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణల మధ్య అమ్మవారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి సూర్య బోనం సమర్పించటం, భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి కల్యాణోత్సవ కార్యక్రమంలో

నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలి

షాద్నగర్ ఎసిపి ఎస్. లక్ష్మీనారాయణ

తలకొండపల్లి అక్టోబర్14,ప్రభాత వార్త: వార్షిక తనిఖీలో భాగంగా తలకొండపల్లి పోలీస్ స్టేషన్ను షాద్నగర్ ఏసిపి ఎస్. లక్ష్మీ నారాయణ మంగళవారం నాడు తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ పోలీస్స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీట్స్, హిస్టరీ షీట్స్, సస్పెక్ట్స్ షీట్స్ లిస్టును తనిఖీ చేసి వారిపై నిఘా ఏర్పాటు చేయాలన్నారు. కొత్తగా రౌడీషీట్స్లో ఎవరైనా ఉంటే ప్రపోజల్స్ పంపించాలన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్లో భాగంగా గ్రామాలలో సిసి కెమెరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. ప్రజా ఫిర్యాదులో ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.సిసిఎన్టీఎస్ అప్లికేషన్లో ఎప్పటికప్పుడు డేటాను నమోదు చేయాలని, అందరు సిబ్బంది క్రమశిక్షణ, సమయ పాలన, నిబద్ధత కలిగి ఉండాలన్నారు. బాధితులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికతో పకడ్బందీగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఆమంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.జానకిరామ్ రెడ్డి, ఎస్ఐలు ఎ. శ్రీకాంత్, కె.శేఖర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అందుబాటులో శనగ విత్తనాలు

జిల్లేడు చౌదరిగూడెం,అక్టోబరు ,14 (ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రైతుల కోసం శనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి రాజేందర్రెడ్డి మంగళవారం తెలిపారు. యాసంగి 2025 సీజన్కి సంబంధించి జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా మండలానికి క్లస్టర్ ప్రదర్శన ద్వారా 200 బ్యాగుల నంద్యాల శనగలు వితీనిబి 47 అనే రకం విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విత్తనాల పూర్తి ధర రూ.10వేలు క్వింటాలు, 40% సబ్సిడీ ద్వారా రూ.6వేలు క్వింటాలకు ధరతో రైతులకు అందజేయనున్నట్లు ఆయన పెర్కొన్నారు. ఈ రకం విత్తనాలు నంధ్యాల పరిశోధన స్థానం నుంచి వెలువడ్డాయని, దేశవాలి రకానికి చెందిన ఈ రకం మొక్కలు 55 నుంచి 60 సెంటీమీటర్లు పెరుగుతుందని తెలిపారు. దీంతో యంత్రంతో పంట కోయడానికి అనువైన రకమని ఆయన తెలిపారు. విత్తనాలు కావలసిన రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డులను సమర్పించి విత్తనాలను పొందాలని ఆయన పెర్కొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి

బుద్దుల జంగయ్య

జిల్లేడు చౌదరిగూడెం,అక్టోబరు 14 (ప్రభాతవార్త): కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు బుద్దుల జంగయ్య అన్నారు. మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లేడు చౌదరిగుడా మండల సమితి ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలని అందులో గృహలక్ష్మి పథకం కూడా ఉందని తెల్ల రేషన్ కార్డు ఉన్న ఇంటి మహిళ యజమానికి ప్రతి నెల రూ. 2500 ఇస్తామని హామీ ఇచ్చారని అన్నారు. సాధ్యం కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని పెర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు పరుస్తున్న పథకాలలో మహిళలకు ఉచిత బస్సు తప్ప ఏ ఒక్క హామీ సక్రమంగా అమలు కాలేదని అన్నారు. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఫ్రీ కరంట్ అన్నారు కానీ చాలామంది పేదలకు ఆ పథకం సక్రమంగా అందడం లేదని ఆయన పెర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరు ఎస్సీ ఎస్టీలకు ఆరు లక్షల ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షలకే ప్రొసీడింగులు ఇస్తున్నారని అన్నారు. రైతులకు సంవత్సరానికి పెట్టుబడి సాయం 15000 ఇస్తామని 12,000కి కుదించారని తెలిపారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీలు నేరవేర్చాలని ఆయన డిమాండ్ చూశారు. లేని యేడల ఈ నెల 19వ తేదీన పార్టీ మండల విస్తృత కౌన్సిల్ సమావేశం నిర్వహించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లేడు చౌదర్ గూడా మండల కార్యదర్శి జిల్లెల్ల వెంకటేష్, మండల సహాయ కార్యదర్శులు కాలపురం బాలరాజ్, ఎండి షబ్బీర్, మండల కార్యవర్గ సభ్యులు వీరేశం, లింగమయ్య, తదితరులు పాల్గొన్నారు .



సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు బుద్దుల జంగయ్య

విద్యార్థులకు సిఆర్పి పై అవగాహన కల్పిస్తూ డెమో చూపిస్తున్న దృశ్యం

మహాత్మా గాంధీ, జ్యోతిరావు పూలే హాస్టల్లో సిఆర్పిపై అవగాహన

యాచారం,అక్టోబరు 14 (ప్రభాతవార్త): సి ఆర్ పి పైన అవగాహన పొందడం ప్రజలందరికీ ఎంతో అవసరమని డాక్టర్ ప్రియాంక అన్నారు. మంగళవారం యాచారం మండల పరిధిలోని సాగర్ రహదారి సమీపంలో గల నెక్సస్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఎం జె పి టి ఆర్ గర్ల్స్ పాఠశాల కళాశాల లోని విద్యార్థులకు సిఆర్పి పై యాచారం డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ.. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజలందరూ సిఆర్పి పై అవగాహన పొందడం వల్ల ఒక ప్రాణానికి కాపాడిన వారు అవుతారని పేర్కొన్నారు. ఒక వ్యక్తి అకస్మికంగా అనారోగ్యానికి గురై సొమ్మసిల్లిపడి పోయినప్పుడు సిఆర్పి చేయడం వల్ల ఆ ప్రాణాన్ని కాపాడడం జరుగుతుందని వాటి నియమ నిబంధనలు వాటి పై అవగాహన కల్పిస్తూ విద్యార్థులకు డెమో చూపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్కు బైలాస్ ప్రతుల అందజేత

షాద్ నగర్, అక్టోబరు 14 (ప్రభాతవార్త): షాద్నగర్ బార్ అసోసియేషన్ తరఫున సీనియర్ న్యాయవాది కంచి రాజగోపాల్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన బై లాస్ డ్రాఫ్ట్ కమిటీ మంగళవారం బాధ్యతను విజయవంతంగా పూర్తి చేసి, రూపొందించిన ఉపనియమావళి ప్రతులను ఈరోజు అధికారికంగా బార్ అసోసియేషన్ షాద్ నగర్ కు అందజేసింది. ఈ కమిటీని బార్ అసోసియేషన్ గతంలో ఉపనియమావళి రూపకల్పన కోసం ఏర్పాటు చేసింది. కమిటీలో శ్రీ కంచి రాజగోపాల్ (చైర్మన్), సభ్యులుగా శ్రీమతి సబియా సుల్తానా, ఎం.ఏ. కరీం, ఎన్. వేణుగోపాలరావు, తెల్లెంటికల అంజయ్య, దొడ్డి శ్రీనివాస్ సభ్యులుగా నియమించారు. కమిటీ సభ్యులు గత కొన్ని నెలలుగా తీవ్ర కృషి చేసి, మహబూబ్నగర్, రంగారెడ్డి, రాజేంద్రనగర్, జడ్చర్ల వంటి పలు బార్ అసోసియేషన్లను వ్యక్తిగతంగా సందర్శించారు. ఆయా ప్రాంతాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ న్యాయవాదులు, యువ న్యాయవాదులతో సమగ్ర చర్చలు జరిపి, వారి సూచనలు, అభిప్రాయాలు, మరియు అనుభవాలను జనరల్ బాడీ మీటింగ్ లో చర్చల ఆధారంగా, షాద్నగర్ బార్ అసోసియేషన్ సభ్యుల సంక్షేమం, ప్రొఫెషనల్ ప్రమాణాలు, పారదర్శక వ్యవస్థ మరియు సమగ్ర పరిపాలనను దృష్టిలో ఉంచుకొని కొత్త బై లాస్ (ఉపనియమావళి) రూపకల్పన చేశారు. బార్ అసోసియేషన్ సభ్యులు అందరూ చూపిన సహకారం, ఐక్యత, నిబద్ధత పట్ల ఆయన ప్రశంసలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

బైలాస్ కమిటీ సభ్యులు

కర్కాస్ తండా ముత్యాలమ్మ దేవాలయ అభివృద్ధికి సహకారం

సుంకిరెడ్డి రాఘవేంద్రరెడ్డి

తలకొండపల్లి, అక్టోబరు 14 (ప్రభాతవార్త): తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామ పంచాయతీకర్కాస్ తండాలో పర్యటించిన..ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తండాలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి,దేవాలయం అభివృద్ధికి కృషిచేస్తానని అన్నారు.ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ముత్యాలమ్మ దేవాలయాన్ని సందర్శించి ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన పూజలోపాల్గొన్నారు.
ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... దేవాలయాలు మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలు అని వాటిని మన భవిష్యత్తు తరాలకు అందించడం మన బాధ్యత అని,గత మూడు సంవత్సరాల నుండి నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపుగా 160 పైగా దేవాలయాల అభివృద్ధికి మా ఐక్యత ఫౌండేషన్ ద్వారా సహకారం అందించానని,కర్కాస్ తండా పర్యటనలో బాగంగా తండావాసుల కోరిక మేరకు నిర్మాణంలో ఉన్న ముత్యాలమ్మ దేవాలయ అభివృద్ధికి తన వంతు తోడ్పాటును అందిస్తానని తెలుపుతూ,ఆలయానికి గ్రిల్స్ నిర్మాణంతో పాటు,పెయింటింగ్ పనుల పూర్తికి హామీఇవ్వడం జరిగింది,ఈ సందర్భంగా ముత్యాలమ్మ దేవాలయ అభివృద్ధికి సహకారం అందిస్తున ర సుంకిరెడ్డి గారిని ఘనంగా సత్కరించి వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో..ఖానాపూర్ మాజీ సర్పంచ్ లు బొజ్జ వెంకట్రాం రెడ్డి గారితో పాటుశంకర్ నాయక్, గంగ నరసింహ,మాజీ ఉప సర్పంచ్ లు రవి,కరుణాకర్ రెడ్డి,స్థానిక నాయకులు గోపాల్ నాయక్ ,శ్రీను,శివాజీ,మల్లేష్,యువజన నాయకులు రాజేందర్ ,నర్య ,సంతోష్,చిన్న కృష్ణ,బాలకోటి,దేవేందర్,అంజ్య, శంకర్, రాజు లతో పాటు తదితరులు పాల్గొన్నారు..

రైతులకు సబ్సిడీ కింద సన్ఫ్లవర్ సీడ్ ఇవ్వాలని మంత్రికి వినతి

తలకొండపల్లి మహిళారైతు రమాదేవి

తలకొండపల్లి ,అక్టోబర్ 14,ప్రభాత వార్త : తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలోని రైతు వేదికలోజరిగిన వ్యవసాయ శాఖ మంత్రితుమ్మల నాగేశ్వరరావు రైతులతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు .ఈ వీడియో కాన్ఫరెన్స్లో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రమాదేవి పాల్గొని వ్యవసాయ శాఖ మంత్రితో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. మండలంలోని రైతుల సమస్యలపై పలు విషయాలు వ్యవసాయ శాఖ మంత్రి కి తెలిపారు .అలాగే రైతులకు సబ్సిడీ కింద సన్ఫ్లవర్ అందజేయాలని వారు కోరారు. ప్రజా పాలనగా కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని రైతుల పాలిట సంక్షేమ పథకాలు

ఏర్పాటు చేయాలని మంత్రి తో రమాదేవి గారు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జెడిఎ మేడం ఉషారాణి, ఏడి శోభారాణి, పద్మజ గ్రామ రైతులు పెద్దలు తదితరులున్నారు.

రాస్నంలో రోడ్డు వివాదానికి తెర

...ఎస్సీ స్మశానవాటిక వద్ద నిధులు మంజూరు ..ముమ్మరంగా పనులు

యాలాల, అక్టోబరు 14, ప్రభాతవార్త : రాస్నం గ్రామంలో కొంతకాలంగా వివాదాస్పదంగా మారిన రోడ్డు అంశం పరిష్కారమైంది. ఎస్సీ స్మశానవాటిక రోడ్డు నిర్మించేందుకు మార్గం సుగమం అయింది. తాండూరు ఎమ్మెల్యే బీ.మనోహర్రెడ్డి కృషి ఫలితంగా జఠిలమైన సమస్యకు పరిష్కారం లభించింది. వివరాల్లోకి వెళితే.. నాలుగు నెలల క్రితం గ్రామంలోని ఎస్సీ స్మశానవాటికకు వెళ్లే మార్గంలో ఇద్దరు రైతుల వ్యవసాయ పొలాలు ఉన్నాయి. వారి భూపంపకాల సమయంలో స్మశానవాటికకు ఉన్న పాత రోడ్డును ఓ రైతు ధ్వంసం చేశారు. దాంతో ఒకవర్గం ప్రజలు తీవ్ర ఆగ్రహం చెందారు. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసుస్టేషన్ వరకూ వివాదం వెళ్లింది. ఫలితం ఇరువర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎమ్మెల్యే మనోహర్రెడ్డి ఇరువర్గాలను రాజీ చేసి సమస్య పరిష్కరించారు. ధ్వంసం చేసిన స్థలాన్ని పర్యవేక్షించిన ఎమ్మెల్యే రోడ్డును పునర్నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. అంతటితో ఆగకుండా రూ.5 లక్షల

ప్రారంభమైన రోడ్డు పనులు

ఎన్ఆర్ఈజీఎస్ నిధులను మంజూరు చేయించారు. ఆరు నెలల క్రితమే ఈ నిధులు గ్రామంలోని బీసీ బండారి కాలనీకి మంజూరు చేయగా వాటిని ఎస్సీ స్మశానవాటికకు మళ్లించారు. సోమవారం నుంచి రోడ్డు పనులు వేగమంతంగా సాగుతున్నాయి. ఎమ్మెల్యే చొరవకు గ్రామంలోని ఇరువర్గాలు హర్షం వ్యక్తం చేశారు. జఠిలమవుతున్న సమస్యను సమయస్ఫూర్తితో పరిష్కరించడం పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఇలా ఉండగా ఈ అంశాన్ని రాజకీయం చేయాలని కొన్ని దుష్టశక్తులు పన్నిన పన్నాగం విఫలమైందని గ్రామస్తులు గుర్తు చేశారు.

బీరప్ప ఆలయ నిర్మాణానికి తొలగిన అడ్డంకి

-20 ఏళ్ల సమస్య ఎమ్మెల్యే చొరవతో 8 రోజుల్లో పరిష్కారం -కొత్త కురుమ శివకుమార్

మంచాల, సెప్టెంబరు 14ప్రభాతవార్త : మంచాల మండలం మంచాల గ్రామంలో బీరప్పాలయ భూ వివాదం 20 ఏళ్లుగా అపరిస్కృతంగా ఉండగా స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చొరవతో సమస్యకు తెరపడింది. దశాబ్దాల నుండి బీరప్ప నిర్మాణం కలగానే ఉండిపోయిందని , 24 గుంటల భూ సమస్య దీనికి కారణమని గతవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్, మాజీ జెడ్పిటిసి పొట్టి ఐలయ్య, మంచాల కురుమ సంఘ పెద్దలతో కలిసి ఎమ్మెల్యేకి ఈ సమస్యకు పై వివరించారు. సమస్య తెలుసుకున్న తక్షణమే పరిష్కారానికి ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక చొరవతో సంబంధిత వ్యక్తులను సంప్రదించి సానుకూల వాతావరణాన్ని కి కృషి చేశారని ఇందుకు మంగళవారం ఎమ్మెల్యే ని మంచాల కురుమ సంఘం పెద్దలు, కొత్త కురుమ

ఎమ్మెల్యేను సన్మానించిన కురుమ సంఘం పెద్దలు

శివకుమార్ ,మంగమ్మ, పొట్టి ఐలయ్య, నంది వనపర్తి మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, జిల్లా రైతు సేవ సహకార సంఘం చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, తదితరులు శాలువాతో సత్కరించి పూలమాలతో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచాల మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సమస్య పరిష్కారంలో సహకరించిన సీఐ మధుకి కొత్త కురుమ శివకుమార్ ధన్యవాదాలు తెలిపారు.

ముందస్తు జాగ్రత్తే ఔషధం

-నేటి నుండి గాలికుంటు వ్యాధికి టీకాల పంపిణీ -రైతులు ఆర్థికంగా నష్టపోకుండా ఉండేందుకే.. -జిల్లా పశువైద్యాధికారి మధుసూదన్

రంగారెడ్డి అర్బన్,అక్టోబరు14, ప్రభాతవార్త: ప్రతి ఆరు నెలలకొకసారి ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పంపిణీ చేస్తారు. ఈ క్రమంలో ఈ నెల 15 నుంచి నెల రోజుల పాటు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పంపిణీకి పశు సంవర్ధక శాఖ సిద్ధమైంది. అంటువ్యాధి అయిన ఈ వ్యాధిని సకాలంలో గుర్తించి నివారణ చర్యలు చేప ట్టకపోతే పశువులు, వాటి పాలు తాగిన దూడలు మృత్యువాత పడే ప్రమాదముంది. ఈ వ్యాధి వైరస్ ద్వారా గాలిలో వ్యాప్తి చెందుతుంది. ఈ వ్యాధి ప్రధా నంగా పశువులు, పందులు, గొర్రెలు, మేకలు వంటి గిట్టలు కలిగిన జంతువులకు సోకుతుంది. గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ఈ నెల 15 నుంచి నెల రోజుల పాటు పశువులకు వేయనున్నారు. నాలుగు నెలలు దాటిన ప్రతి పశువుకు ముందు జాగ్రత్త చర్యగా ఈ టీకా వేయించాలని అధికారులు రైతులకు సూచిస్తున్నారు. 2019 పశుగణన లెక్కల ప్రకారం రంగారెడ్డి జిల్లాలో మొత్తం 3,87,000 పశువులు ఉండగా ఇందులో 1,47,000 ఆవులు,2,40,000 గేదెలు ఉన్నాయి. వీటన్ని టికీ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసేందుకుజిల్లా పశు సంవర్ధక శాఖ సమాయత్తమైంది.ఇందు కోసం జిల్లాలోని 50 పశువైద్యశాలలు,137 పశువైశాల ఉపకేంద్రాల్లో 50 పశు వైద్యాధికారులతో కలిసి వైద్య సిబ్బంది బృందాలుగా గ్రామాల్లో పర్యటించి వైద్యసేవలు అందించనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జాతీయ పశువ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు.ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు టీకాల పంపిణీ ఉంటుందని అధికారులు తెలిపారు.

జిల్లా పశువైద్యాధికారి మధుసూదన్

గాలికుంటు వ్యాధి వ్యాప్తి ఇలా...

పశువులకు సోకే ప్రధాన వ్యాధుల్లో గాలికుంటు ఒకటి. గాలి ద్వారా వ్యాపిస్తుంది. ప్రధానంగా ఈ వ్యాధి ఆపో వైరస్(ఏడు విభిన్న సెరోటైప్లతో) ద్వారా వస్తుంది.వ్యాధి సోకిన జంతువులతో ప్రత్యక్ష సంబంధం(లాలాజలం, పాలు,వీర్యం,పెండ ద్వారా వ్యాపిస్తుంది.అంతే కాకుండా పశువులు కలుషిత నీరు,ఆహారం తీసుకోవడం వల్ల వృద్ధి చెందుతుంది.కలుషితమైన ఆహారం, నీరు

మాడ్గుల మండలంలోని పల్లెతాండ చెందిన మోతీలాల్నాయక్ అవులు

తీసుకోకుండా రైతులు జాగ్రత తీసుకోవాలి.పశువుల్లో గాలికుంటు వ్యాధి అలసత్వం వహిస్తే మృత్యువాత పడే ప్రమాదం రేపటి నుంచి గాలికుంటు వ్యాధినివారణ టీకాల పంపిణీఆర్థిక ప్రభావంగాలికుంటు వ్యాధి అరుదుగా సోకే ప్రాణాంతక వ్యాధి కాకపోయినప్పటికీ శాశ్వత ప్రభావాలు తీవ్రం గా ఉంటాయి. వ్యాధి బారినపడ్డ పశువుల్లో పాల దిగుబడి తగ్గుతుంది. శాశ్వత కుంటితనం రావడం, దీర్ఘకాలిక పొదుగు వాపు,అబార్షన్ కావడం, గర్భం దాల్చడంలో సమస్యలు రావడం ఉంటాయి. దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోతారు.

-నియంత్రణ, చికిత్స..

పశువుల నేరు, కాలిగిట్టల మధ్య ఏర్పడిన పుండ్లను పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో శుభ్రంగా కడగాలి. తరువాత బోరోగ్లిజరిన్ పేస్టు పుండ్ల పై రాయాలి.పెన్సిలిన్ వంటి యాంటిబయా టిక్ మందులను పశువులకు ఇవ్వాలి.

-వ్యాధి లక్షణాలు..

గాలికుంటు వ్యాధి సోకిన పశువులు 24 గంట ల్లోగా చిక్కిపోయి అల్సర్కు గురవుతాయి. వ్యాధి బారిన పడిన పశువుల ఉష్ణోగ్రత 104 డిగ్రీల నుంచి106 డిగ్రీల వరకు ఉంటుంది. రెండు నుంచి ఆరు రోజుల వరకు జ్వరం తీవ్రత ఎక్కువగా ఉంటుంది. నోరు,పెదాలు,నాలుక,చన్నులతో పాటు కాళ్ల గిట్టల మధ్య పుండ్లు వచ్చి అనతికా లంలోనే ఈ వ్యాధి వ్యాపిస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువులు ముడుచుకుని పడుకుంటాయి. దీని కారణంగా పశువులు మేత మేయవు, నీళ్లు సరిగా తాగవు, నెమరు వేయలేవు. నోటి నుంచి సొంగాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువులకు వేయించాలి.ప్రతి ఆరు నెలలకు ఒక్క సారి టీకాను వేయిస్తే పశువులకు గాలికుంటు వ్యాధి సోకదు. నాలుగునె లల వయస్సు నిండిన దూడల నుంచి అంతకంటే ఎక్కవ వయస్సు ఉన్న పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా గాలికుంటు వ్యాధి నివారణ వైద్య కార్యక్రమం ఈ నెల 15 నుంచి వచ్చే నెల 14 వరకు కొనసాగుతుంది. ఈ వ్యాధి సోకితే ప్రధానంగా పశువుల్లో పాల దిగుబడి తగ్గుతుంది.

-పశువులు గాలికుంటు వ్యాధి బారిన పడక ముందే జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం... డాక్టర్ మధుసూదన్,జిల్లా పశువైద్యాధికారి గాలికుంటు వ్యాదిసోకిన పశువుల నుండి నివారణ ఎలా చేయలంటే సోకిన పశువులను వేరు చేసి బయట తిరగనివ్వొద్దు, పశువులషెడ్లు, ప్రాంగణాల పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.షెడ్లను సోడియం కార్పొనేట్, సోడియం హైడ్రాక్సైడ్ వంటి క్రిమిసంహా రక మందుతో శుభ్రంచేసుకోవాలి. షెడ్లలోకి బయట వ్యక్తులు రాకుండా చూసుకోవాలి. గాలికుంటు టీకాను ఏడాదికి రెండుసార్లు పశువులకు వేయించాలి.లేక సురుగు కారుతుండడంతో పాటు పశువులు బరువు తగ్గిపోతాయి. పశువుల్లో పునరుత్పత్తి తగ్గి పోయి,మూడి పశువులు ఈరుసుకు పోయే అవకాశం ఉంటుంది. కాళ్ల మధ్యన పుండ్లు రావడంతో సరిగా నడవలేవు.పాల ఉత్పత్తి తగ్గడమే కాకుండా వ్యాధి నిరోధక శక్తి తగ్గి కొన్నిసార్లు పశువులు(ఎక్కువగా దూడలు) చనిపోయే అవకాశం ఉంటుంది.ముందస్తు నివారణలో భాగంగా టీకాలు వేయిం చడమే ఉత్తమమని పశువైద్యాధికారులు తెలిపారు. వ్యాధి సోకిన పశువుల పాలను తాగిన దూడలు చనిపోయే అవకాశముంది.

కొర్రెముల గ్రామంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే రోడ్లపై గుంతలను మట్టితో పూడ్చుతున్న దృశ్యం

పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేశం

ఫుట్కేసర్ రూరల్, అక్టోబరు 14, ప్రభాతవార్త : పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కడి బాధ్యతయని ప్రతి ఒక్కరూ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొనాలని సీతాఫల్మండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.వెంకటేశం అన్నారు. పోచారం మున్సిపల్ కొర్రెముల గ్రామంలో నగరంలోని సీతాఫల్మండికి చెందిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామంలోని వీధుల్లో తిరిగి చెత్తను తొలగించడం, రోడ్డుకు ఇరువైపుల ఉన్న పిచ్చిగడ్డిని తొలగించి శుభ్రం చేశారు. రోడ్డపై ఉన్న గుంతల్లో మట్టిపోసి చదును చేశారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించడానికి సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. స్వచ్ఛతతోనే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని ప్రోగ్రాం ఆఫీసర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నవీన్ కుమార్, దీపక్, ఖలీల్, మహాలక్ష్మీ, అరుణ, సౌజన్య, భార్గవి, సందీప్, భువనేశ్వరీ, స్నేహ, గ్రామస్తులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ డిజిపినీ కలిసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్

తలకొండపల్లి ,అక్టోబరు 14, ప్రభాతవార్త : హైదరాబాద్ నగరంలోని డిజిపి కార్యాలయంలో ఇటీవల పదవీ బాధ్యతలు స్వీక రించిన డిజిపి బి. శివధర్ రెడ్డినీ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెంగోలి శ్రీనివాసరెడ్డి మంగళ వారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

బాల బాలికలకు పౌష్టికాహారంపై అవగాహన ఉండాలి

సిడిపిఓ ఉదయ

షాద్నగర్, అక్టోబరు 14, ప్రభాతవార్త : మండల పరిధిలోని చించోడులో సూపర్వైజర్ విజయలక్షి మ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ సీడీపీవో ఉదయ మాట్లాడుతూ బాల బాలికలకు పౌష్టికాహారం అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల జరిగే అనర్థాలపైన వివరించారు. అనంతరం గర్భిణీ మహిళలకు అంగన్వాడి ఆహ్వాన కార్యక్రమం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయలక్షి మ , ఎంఈఓ మనోహర్, చించోడు పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ ప్రవంతి హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస స్కూల్ హెచ్ఎం రామచందర్ , ప్రగతి ఎన్జీవో టీం నవ్య, తులసి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొన్న సిడిపిఓ ఉదయ

కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయంలో స్వీపర్, మరియు స్కావెంజర్ కొరకు దరఖాస్తులు చేసుకోండి

మండల విద్యాధికారి చంద్రప్ప

కోట్పల్లి,అక్టోబరు 10, ప్రభాతవార్త; కోట్పల్లి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలిక స్వీపర్, మరియు స్కావె